
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 16, డిసెంబర్ 2025 16 పేజీలు



# అనుకున్నదొకటి.. అయ్యిందొకటి

## కేవలం 10 ఓట్ల తేడాతో ఓటమిపాలైన ఎస్సై వెంకటేశ్వర్లు

కోదాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

పోలీసు శాఖలో మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని సేవలు అందించి కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై స్థాయికి ఎదిగారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా సమస్యల

2లో...



# ముగిసిన మూడో విడత.. ప్రచారం

**పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు**

- సూర్యాపేట జిల్లాలో 7 మండలాలు, నల్లగొండ జిల్లాలో 9 మండలాల్లో మూడో విడత ఎన్నికలు
- నేడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ
- రెండు విడతల్లో సత్తా చాటిన కాంగ్రెస్
- మూడో విడతలో మెజార్టీ స్థానాల్లో గెలుపునకు కృషి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత ప్రచారానికి సోమవారం సాయంత్రం తెరపడింది. వారం రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు ముమ్మర ప్రచారం చేశారు. మైకులతో వీధులన్నీ మారుమోగాయి. ఇక అభ్యర్థులు పోలింగ్కు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈనెల 17న మూడో విడత పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లాలోని ఏడు మండలాలలో, నల్లగొండ జిల్లాలోని 9 మండలాలలో మూడో విడత పోలింగ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



2 లో..




2 లో..

# మిశ్రమ ఫలితాలు

- రెండో విడతలో హస్తంకు నిరాశే
- జోరు కొనసాగించిన బిఆర్ఎస్
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ 353, బిఆర్ఎస్ 168 ,సిపిఐ ,సిపిఎం 15 ,ఇతరులు 50 స్థానాలు కైవాసం
- యాదాద్రి జిల్లాలో అధికార పార్టీకి గట్టి షాక్
- బిఆర్ఎస్ 62, కాంగ్రెస్ 70,, సీపీఎం 5,బీజేపీ 01,ఇతరులు 11మలి విడత ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపునున్న ఫలితాలు
- వలిగొండ ,భువనగిరి మండలాల్లో బిఆర్ఎస్ జోరు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండో విడత ఫలితాలు రాజకీయ పార్టీల లెక్కలనే మార్చేశాయి. అధికార కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోగా, బీఆర్ఎస్ మాత్రం తన పట్టు సడలలేదని మరోసారి నిరూపించింది. మొత్తం ఫలితాల్లో కాంగ్రెస్ 58 స్థానాలు సాధించినా, గ్రామస్థాయి రాజకీయాల్లో కీలకంగా మారుతున్న ధోరణుల కారణంగా హస్తానికి స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. ఇక బీఆర్ఎస్ 55 స్థానాలతో కాంగ్రెస్‌ను తక్కువ తేడాతో వెంటాడుతూ రాజకీయంగా పైచేయి సాధించినట్లు



2 లో..

# విధులు నిర్వహించే సిబ్బందికి మూడవ విడత ర్యాండ్ మై జేషన్

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి, డిసెంబర్ 15

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్లోని మండలాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈనెల 11 , 14 తేదీలలో నల్గొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా ఈనెల 17న దేవరకొండ డివిజన్ పరిధిలోని

# ముగిసిన మూడో విడత ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

నేడు మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ మెటీరియల్ ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేయనున్నారు. నేడు ఉదయం 10 గంటలకు పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకుంటారు. జిల్లా కలెక్టర్లు ఈ కేంద్రాలను పరిశీలించనున్నారు. ప్రిసైడింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులు పోలింగ్కు సంబంధించి అన్ని రకాల చర్యలను తీసుకోనున్నారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసే విధంగా నల్లగొండ, సూర్యాపేట జిల్లా ఎస్పీలు శరత్చంద్ర పవర్, నరసింహ తగిన చర్యలు తీసుకున్నారు. ఐదు అంచల భద్రత ఏర్పాట్లను చేశారు. మూడవ విడతలో సూర్యాపేట జిల్లాలో చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు మండలాలలో పోలింగ్ జరగనుంది. ఈ మండలాలలో మూడో విడతలో 146 గ్రామ పంచాయతీల సర్పంచులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 22 సర్పంచుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 1333 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగాల్సి ఉండగా 157 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. దీంతో 124 గ్రామపంచాయతీ సర్పంచ్ల స్థానాలకు 1176 వార్డు సభ్యుల స్థానాలకు ఈ నెల 17న పోలింగ్ జరగనుంది. 30 రిజర్వు సిబ్బందిని కలుపుకొని ప్రిసైడింగ్ అధికారులు 1538 ఓపిఓలు 2026 మందిని పోలింగ్ నిమిత్తం నియమించారు. సోమవారం రాండ్మైజేషన్ కూడా నిర్వహించారు. పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సోమవారము కలెక్టరేట్లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ర్యాండమైజేషన్ చేశారు. నల్లగొండ జిల్లాలోని చందంపేట్, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, గుండ్లపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరేడు కొమ్ము, పెద్ద అడిశర్లపల్లి మండలాలలోని 269 గ్రామపంచాయతీ సర్పంచులకు 2206 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తగిన ఏర్పాట్లు చేశారు. నేడు ఆయా మండల కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ చేయనున్నారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలింగ్ సిబ్బందిని నియమించి ర్యాండమైజేషన్ చేపట్టారు. రెండో విడత ఎన్నికల ఫలితాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ మెజార్టీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలను కైవసం చేసుకుని అగ్రభాగాన నిలిచింది. నల్లగొండ జిల్లాలో 282 గ్రామాలలో పోలింగ్ నిర్వహించగా ఏకగ్రీవాలను కలుపుకొని 169 గ్రామాల్లో కాంగ్రెస్ గెలుపొందగా 64 గ్రామాలలో భారత రాష్ట్ర సమితి ఒకచోట బిజెపి రెండు గ్రామాల్లో సిపిఎం 43 చోట్ల ఇతరులు గెలుపొందారు. సూర్యాపేట జిల్లాలో 181 గ్రామాలలో ఏకగ్రీవాలను కలుపుకొని 107 గ్రామాల్లో కాంగ్రెస్ 44 చోట్ల భారత రాష్ట్ర సమితి రెండు గ్రామాల్లో బిజెపి 18 గ్రామాల్లో ఇతరులు ఆరు చోట్ల సిపిఎం నాలుగు చోట్ల సిపిఐ గెలుపుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 గ్రామాల్లో 71చోట్ల కాంగ్రెస్ 60 గ్రామాల్లో భారత రాష్ట్ర సమితి ఒకచోట బిజెపి 12 చోట్ల ఇతరులు ఐదు గ్రామాల్లో సిపిఎం ఒక గ్రామంలో సిపిఐ గెలుచుకుంది. ఇక మూడో విడతలో కూడా కాంగ్రెస్ మెజార్టీ సర్పంచి వార్డు సభ్యుల స్థానాలను కైవసం చేసుకునే దిశగా కృషి చేస్తుంది. మూడో విడతలో సూర్యాపేట జిల్లాలో జరిగే పోలింగ్ రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఈనెల 17న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే 22 గ్రామపంచాయతీలు సర్పంచులు 157 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయించారు. మరికొన్ని అభివృద్ధి పనులు ప్రగతిలో ఉన్నాయి. హుజూర్నగర్ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే విధంగా మంత్రి కృషి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అభివృద్ధిని ప్రజలు ఆశీర్వదిస్తారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోటీ చేస్తున్న అభ్యర్థులు అంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అంటున్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంట్లో లబ్ధి పొందారని అంటున్నారు. నల్లగొండ జిల్లాలో కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళలకు ఎక్కువ మొత్తంలో గ్రామాలను కేటాయించగా పోటీ చేసి తమ సత్తాను చాటుకున్నారు. నల్లగొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా 405 గ్రామపం చాయతీలు మహిళలకు కేటాయించారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా 213 యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలకు 200 గ్రామపంచా యతీలు మహిళలకు కేటాయించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1782 గ్రామ పంచా యతీలకు గాను 818 గ్రామాలు మహిళలకు కేటాయించగా పోటీ చేసి తమ సత్తాను చాటారు. ఇక తుది విడత పోలింగ్ ఈనెల 17న జరగనున్నందున వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. డబ్బులు, మద్యం, మాం సం, గిఫ్ట్లు అందజేసేందుకు సిద్ధమవు తున్నట్లు సమాచారం. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయ వద్దని అధికారులు ఎన్ని చెప్తున్నప్పటికీ అభ్య ర్థులు మాత్రం తమ పని తాము చేసుకుంటూ వెళుతున్నారు. ఇక తుది విడత పోలింగ్ ముగియగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త పాలకవర్గాలు అభివృద్ధిపై దృష్టి సారించను న్నాయి. ఈనెల 20న కొత్త పాలకవర్గాలు గ్రామాల్లో కొలువు దీరనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది.

# మిశ్రమ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి..)

విశ్లేషకులు చెబుతున్నారు.అదేవిధంగా సీపీఎం 4, బీజేపీ 1, ఇతరులు 4 స్థానాలు దక్కించుకోవడం ద్వారా స్థానిక రాజకీయాల్లో చిన్న పార్టీలు, స్వతంత్రుల ప్రభావం కొనసాగుతోందని స్పష్టమైంది. ఇదిలా ఉంటే పోచంపల్లి మండలంలో 10 కాంగ్రెస్ ,9 బిఆర్ఎస్, ఇతరులు 2,బీబీనగర్ మండలం కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బిజెపి 1, ఇతరులు 6, వలిగొండ మండలంలో కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 17, ఇతరులు 2, సిపిఎం 01, భువనగిరి మండలంలో బిఆర్ఎస్ 13, కాంగ్రెస్ మూడు, సిపిఎం ఒకటి, రామన్నపేట మండలంలో బిఆర్ఎస్ 6, కాంగ్రెస్ 13, సిపిఎం 2 చొప్పున విజయకేతనం ఎగురవేసినట్లు సమాచారం.

**గ్రామస్థాయి లెక్కలు తారుమారు...**

ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులకన్నా అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్, గ్రామాల్లో వారి సామాజిక సంబంధాలు, ఆర్థిక బలం కీలకంగా మారాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ సంక్షేమ పథకాల్ని ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడినప్పటికీ, అవి ఓటుగా పూర్తిస్థాయిలో మారలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం గ్రామాల్లో బలమైన క్యాడర్, పాత సంబంధాలు, మాజీ ప్రజాప్రతినిధుల నెట్వర్క్ను సమర్థంగా ఉపయోగించుకుంది.

**భువనగిరి, వలిగొండలో బీఆర్ఎస్ జోరు...**

ప్రత్యేకంగా భువనగిరి, వలిగొండ మండలాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఊహించినదానికంటే మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గత విభేదాలు, అభ్యర్థుల ఎంపికలో అసంతృప్తి హస్తానికి నష్టం చేకూర్చినట్లు సమాచారం. బీఆర్ఎస్ నేతలు మాత్రం గ్రామాల వారీగా ప్రచారాన్ని విభజించి, స్థానిక సమస్యలను ప్రధానంగా ఎత్తిచూపడం ద్వారా ఓటర్లను ఆకట్టుకున్నారని చెబుతున్నారు.

**రెండో విడత ఫలితాల ప్రభావం మలి విడతపై..**

ఇప్పటికే వెలువడిన ఈ మిశ్రమ ఫలితాలు మలి విడత ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. కాంగ్రెస్లో ఆత్మవిశ్లేషణ ప్రారంభమైంది. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. చిన్నపార్టీలు, స్వతంత్రులు కీలకంగా మారే పరిస్థితి నెలకొంది. మలి విడతలో అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణలు, డబ్బు, ప్రభావం, కుల, సమీకరణలు మరింత కీలకంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఫలితాలు ఒక విషయాన్ని మాత్రం స్పష్టంగా చెబుతున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రాజకీయా లకన్నా స్థానిక నాయకత్వమే కీలకం. కాంగ్రెస్కు ఇది హెచ్చరికగా, బీఆర్ఎస్కు ఇది ఉత్సాహాన్నిచ్చే సంకేతంగా మారింది. మలి విడతలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో చూడాల్సిందే.

# విధులు నిర్వహించే సిబ్బందికి మూడవ విడత ర్యాండ్ మై జేషన్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, గుండ్లపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాలలోని 2206 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరగనున్నాయి.

ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ౕ.శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డీఈవో బిక్షపతి, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్,

తదితరుల ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కాగా 3 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 2647 మంది ప్రిసైడింగ్ అధికారులు, 2959 మంది ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఇందుకుగాను మొత్తం 2206 బృందాలు అవసరం కానున్నాయి. ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు, ఎన్ఐసి ప్రతినిధి ప్రేమ్, తదితరులు ఈ ర్యాండమయ్యేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# అనుకున్నదొకటి.. అయ్యిందొకటి

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. పోలీస్ శాఖలో అధికారులతో సమన్వయంగా మెలుగుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొంటూ విధులను నిర్వహించారు. రిజర్వేషన్ల పుణ్యమా అంటూ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కలిగింది. పదవీ విరమణకు సమయము దగ్గర పడినందున సర్పంచిగా గెలుపొంది మరో ఐదు సంవత్సరాల పాటు గ్రామ ప్రజలకు సేవ చేయాలని అనుకున్నారు. ఎస్సై పదవికి రాజీనామా చేసి సర్పంచ్ గా పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు. ఎన్నికల రంగంలోకి దూకారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూశారు. గెలిచి ప్రజలకు మంచి సేవలు అందించడంతోపాటు గ్రామాభివృద్ధికి పాటుపడాలని అనుకున్నారు పులి వెంకటేశ్వర్లు. 33 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో కానిస్టేబుల్ , హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐగా పనిచేసి పదోన్నతి పై ఎస్సై అయ్యారు. ఆరు నెలల క్రితం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా పులి వెంకటేశ్వర్లు వచ్చారు. స్వగ్రామం కోదాడ మండలం గుడిబండ. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో సర్పంచ్గా పోటీ చేయాలని అనుకున్నారు. 2026 ఏప్రిల్ లో పదవీ విరమణ పొందనున్న వెంకటేశ్వర్లు ఎస్సై పదవికి రాజీనామా చేసి సర్పంచ్ గా పోటీ చేశారు. ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆదరిస్తారని ఎంతో ఆశపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కూడా పులి వెంకటేశ్వర్లకు పూర్తి మద్దతు ఇచ్చింది. గెలుపొందాలని ఆశీర్వదించింది. కానీ దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వలేదని చందంగా వెంకటేశ్వర్ల పరిస్థితి ఏర్పడింది. గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ రెండు వర్గాలుగా ఉండటంతో ఒక వర్గం వెంకటేశ్వర్లకు మద్దతు ప్రకటించకపోవడంతో కేవలం 10 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. గ్రామంలో సీనియర్ నాయకులు మద్దతు ఇచ్చిన రెబల్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందాడు. కానీ పులి వెంకటేశ్వర్లు అనుకున్నదొకటైతే జరిగింది మరొకటి. ఈ అంశం రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశమైంది.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఈఓ పలు విభాగములో ఆకస్మిక తనిఖీలు

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 14,ప్రభాతవార్త**



యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం శివాలయం ఎదురుగా గల పాత ప్రసాదం టికెట్ కౌంటర్ స్థలంను సందర్శించి పరిశీలించారు. ఈ స్థలాన్ని భక్తులకు మరింత ఉపయోగంగా ఉండేలా వినియోగించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులతో దేవస్థానం ఈఓ మాట్లాడి, ప్రసాదం పంపిణీ నాణ్యత, క్యూల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తుల నుండి వచ్చిన సూచనల మేరకు సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రసాదం విభాగంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, భక్తులతో కలిసి ప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరు, భక్తులతో వారి ప్రవర్తనను గమనించి, కౌంటర్ల వద్ద భక్తులతో మాట్లాడి ప్రసాదం నాణ్యతపై సమీక్షించారు. ప్రసాదం నాణ్యతను ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంచాలని ప్రసాదం విభాగ అధికారులను ఆదేశించారు. నాణ్యతలో లోపాలు కనుగొనబడితే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్లలో టికెట్ స్కానింగ్ విధానాన్ని కూడా పరిశీలించారు. భక్తుల అభిప్రాయాల ప్రకారం అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కియోస్క్ ప్రాంతాలను పరిశీలించి, కియోస్క్ యంత్రాల పని తీరును సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ప్రాంతంలో మరో కొత్త కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ ప్రాంగణంలో రానున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి సమబంధించిన ప్రాంతాను పరిశీలించి, భక్తుల సౌకర్యం, శ్రేయస్సు కోసం మెరుగైన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన సూచనలు చేశారు.దాతల విభాగం లో కూడా ఆకస్మిక తనిఖీ నిర్వహించి, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. దాతల విభాగంలో అందుబాటులో ఉన్న వివిధ పథకాల వినియోగంపై భక్తులతో మాట్లాడారు. ఆ విభాగంలోని సిబ్బంది భక్తులకు అన్ని పథకాలు, వాటి లాభాలను స్పష్టంగా, మర్యాదపూర్వకంగా వివరించాలని ఆదేశించారు. ఇట్టి జారీ చేసిన ఆదేశాలపై సంబంధిత అన్ని విభాగాలు తక్షణమే చర్యలు తీసుకుని, భక్తులకు మెరుగైన సేవలు, పారదర్శకత, సంతృప్తిని అందించేలా పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం, సేవల నాణ్యత, పారదర్శకతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు . భక్తుల నుండి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ తక్షణమే సరిదిద్దు చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓ స్పష్టం చేశారు.ఇట్టి తనిఖీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఇతర దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

## వలిగొండలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**వలిగొండ డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
మండలంలోని అరూర్ గ్రామం వలిగొండ తొర్రూర్ ప్రధాన రహదారిపై బైక్ డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మహబూబాబాద్ జిల్లా పోచారం గ్రామానికి చెందిన కుకుంట్ల పవన్ కుమార్, వెంకటేశం లు గ్రామ పంచాయతీలో ఓటు వేసేందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ కు బైక్ పై వెళుతుండగా అరూరు గ్రామం ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న డీసీఎంను ఢీకొనగా పవన్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా, బైక్ పై వెనుక కూర్చున్న వెంకన్నకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ తన సిబ్బందితో చేరుకొని మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడవ విడతలో ఎన్నికలు జరుగనున్న కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండ మైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా



స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

### ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ప్రభాతవార్త వాజేడు** 3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమవారం వాజేడు, ఎంపీడీవో కార్యాలయం లో మూడవ విడ తగ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు



నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు. అధికారుల ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని , అధికారులు విధులకు గైహాజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారం భించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు.ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వాజేడు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో విజయ ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు,జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## దొంగల హల్ చల్.. మోటార్ కేబుల్స్ చోరీ..!

### కల్వర్టులు, చెరువు గట్లు దొంగలకు అడ్డా



**నల్గొండ రూరల్ డిసెంబర్ 15, ప్రభాత వార్త:** నల్లగొండ మండలంలోని ఖాజీ రామారం, శేషమ్మ గూడెం గ్రామ పంచాయతిల్లో మోటారు స్టార్టర్ కేబుల్ వైర్ల చోరీలతో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. మండలంలోని సుమారు 20 మందికి పైగా రైతులు సంబంధించిన మోటార్ స్టార్టర్ కేబుల్ వైర్లు సోమవారం దొంగలు తెల్లవారుజామున కట్ చేసుకొని పోయారు. గ్రామానికి చెందిన రైతు బొల్లెద్దు సైదులు తమ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చూడగా వైర్లు కట్ చేసుకుని పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. మధ్యాహ్నం సమయంలో ఊరికి దూరంగా ఉన్న రోడ్డు కల్వర్టులు, చెరువుగట్లు కాల్వ గట్లపై తిరుగుతూ ఊరికి దూరంగా ఉన్న మోటార్ స్టార్టర్ల టార్గెట్ చేసి అర్ధరాత్రి తర్వాత మోటార్ కేబుల్ లను కట్ చేసుకుని వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గత ఏడాది నుండి ఇలానే జరుగుతున్నాయని ఆనెల క్రితం రైతులు దొంగల్ని పట్టుకొని రూరల్ పోలీసులకు అప్పగించారని దీంతో కొంతకాలం సద్దుమణిగారని అన్నారు. యాసంగి వరి నాట్లు, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అదును చూసి కాపుగాసి కేబుల్ వైర్లను కట్ చేస్తున్నారని అన్నారు. తిప్పర్తి పోలీసులు, నల్గొండ రూరల్ పోలీసులు గ్రామాల్లోని కల్వర్టులు పానగల్ రైతు వేదిక భవనం చెరువు కట్ట స్మశాన వాటికలు దొంగలు వేదిక చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారని పోలీసులు పెట్రోలింగ్, నిఘా పెంచి దొంగలను నియంత్రించాలని రైతుల కోరుతున్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి యువకుడు మృతి

**సూర్యాపేట(రూరల్), డిసెంబర్ 15, ప్రభాతవార్త :**



ఆగిఉన్న లారీని ఢీ కొట్టి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జాతీయ రహదారిపై రాయినిగూడెం శివారులో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయినిగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ హుస్సేన్ అలియాస్ సైదులు(35) మెకానిక్ సూర్యాపేట నుంచి రాయినిగూడెం వెళుతుండగా రహదారి పక్కనే నిలిచి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సయ్యద్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## చిట్యాల మండలంలో పార్టీల వారీగా బలాబలాలు

### కాంగ్రెస్ కు 11.. బీఆర్ఎస్ 5, సీపీఎం 1, కాంగ్రెస్ రెబల్ 1

**చిట్యాల రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు తొలి విడతలో ఎన్నికలు జరిగాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు స్పష్టమైన ఆధిక్యం సాధించారు. మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుతో 11మంది సర్పంచులు విజయం సాధించగా, బీఆర్ఎస్ మద్దతుదారులు 5 స్థానాలను దక్కించుకున్నారు. సీపీఎం, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు ఒక్కొక్క స్థానంలో గెలుపొందారు.

# మండలంలో గెలుపొందిన సర్పంచులు వీరే

**నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచుల ఎన్నికలకు సంబంధించి అధికారులు వివరాలను అధికారికంగా ప్రకటించారు. బృందావనపురం సర్పంచిగా కంభంపాటి సరిత, చాకిరాల సర్పంచిగా మొగలగాని రమ్య, శ్రీరంగాపురం సర్పంచ్ గా పాటిబండ్ల రుక్మిణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చెన్నకేశవపురం సర్పంచ్ గా గోసుల రాజేష్, ఈకే పేట సర్పంచిగా దొడ్డి నరసింహారావు, ఈకే పేట తండా సర్పంచిగా ధారావత్ వరలక్ష్మి, కాగిత రామచంద్రపురం సర్పంచిగా చక్రాల ఉమా, కరివిరాల సర్పంచిగా మారోజు పార్వతమ్మ, నడిగూడెం సర్పంచిగా దున్న శ్రీనివాస్, నారాయణపురం సర్పంచ్ గా అట్లూరి పుష్పావతి, రామాపురం సర్పంచ్ గా బూత్కూరి వెంకటరెడ్డి, రత్నవరం సర్పంచిగా దాట్ల నాగేశ్వరరావు, సిరిపురం సర్పంచ్ గా వెంపటి రామారావు, తెల్లబెల్లి సర్పంచ్ గా ఇమల వంగు సరోజినీ, వల్లపురం సర్పంచ్ గా కేశ గాని సరిత వేణుగోపాలపురం సర్పంచిగా వేల్పుల సోమయ్య ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. ఈ మేరకు ఉపసర్పంచులను కూడా ఎన్నుకున్నారు. సిరిపురంలో నువ్వా నేనా అన్నట్లు జరిగిన పోటీలో వెంపటి రామారావు 399 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రామాపురంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బూతుకూరు వెంకటరెడ్డి విజయం సాధించారు. నారాయణపురంలో మాజీ సర్పంచ్ అట్లూరి నాగేందర్ రెడ్డి భార్య పుష్పావతి గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో భర్త నాగేందర్ రెడ్డి గెలు పొందగా ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో భార్య పుష్పావతి గెలుపొందింది.

నడిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి దున్న శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. గత మూడు పర్యాయాలుగా భారత రాష్ట్ర సమితి, టిడిపి అభ్యర్థులు సర్పంచ్గా గెలుపొందగా ఈసారి కాంగ్రెస్ తరపున దున్న శ్రీనివాస్ 707 ఓట్ల మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించి కాంగ్రెస్ జెండాను నడిగూడెం గడ్డపై ఎగురవేశారు. కాగిత రామచంద్రపురం సింగిల్ విండో ఛైర్మన్ గోసుల రాజేష్ కేశవాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందారు. ఈకే పేట తండా నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడడంతో మొదటి సర్పంచిగా ధారావత్ వరలక్ష్మి విజయం సాధించి మొదటి సర్పంచిగా పేరు నమోదు చేసుకున్నారు. గతంలో ఎంపీపీకి పోటీపడి ఓటమిపాలైన రత్నవరం గ్రామానికి చెందిన దాట్ల నాగేశ్వరరావు ఎట్టకేలకు రత్నవరం సర్పంచిగా విజయం సాధించారు.

ఈకే పేట, కరివిరాల గ్రామాలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలుపొందారు. మెజార్టీ సర్పంచుల స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మండలంలో ఆదివత్యాన్ని నిలుపుకుంది. ఈనెల 20న నూతన సర్పంచులు పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వము గెజిట్ జారీ చేసింది. ఈనెల 20న కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి.




## అధికంగా వల్లాపురంలో 94 పోలింగ్ నమోదు

**నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఒండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలో 16 గ్రామపంచాయతీలలో అత్యధికంగా వల్లపురం గ్రామపంచాయతీలో 94.96 పోలింగ్ నమోదయింది. చాకిరాల గ్రామ సర్పంచి ఏకగ్రీవం కావడంతో అతి తక్కువగా పోలింగ్ 77.45 శాతం నమోదయింది. మండలంలో 22,862 మంది ఓటర్లు ఉండగా 20,393 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగిత రామచంద్రపురం లో 88.89 శాతం, కరివిరాలలో 89.55 శాతం, చెన్నకేశవపురంలో 90.37 , వేణుగోపాలపురంలో 92.70 శాతం, నడిగూడెంలో 85.72 శాతం, నారాయణపురంలో 90.62 శాతం, సిరిపురంలో 91.09 , వల్లపురంలో 94.96 , ఈకే పేటలో 88.98 , ఈకే పేట తండాలో 91.44 శాతం, రామాపురంలో 89.06 , తెల్లబెల్లిలో 89.28 , రత్నవరంలో 86.58 , శ్రీరంగాపురంలో 82.87 పోలింగ్ నమోదయింది. ఈసారి మండలంలో పోలింగ్ శాతం పెరిగింది. వలస ఓటర్లను అభ్యర్థులు గ్రామాలకు రప్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూశారు. ముఖ్యంగా కొత్తగా ఓటు వచ్చిన యువ ఓటర్లు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఓటింగ్ శాతం పెరిగింది. మండల వ్యాప్తంగా 89.20 పోలింగ్ నమోదు కావడం అంటే ఎక్కువ అని చెప్పాలి. ముఖ్యంగా వలస ఓటర్లు కూడా గ్రామాలకు ఒకరోజు ముందుగానే చేరుకొని తమకు ఇష్టమైన అభ్యర్థులకు ఓట్లు వేసి తిరిగి వెళ్ళిపోయారు. మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# మండలంలో 88.78 శాతం పోలింగ్ నమోదు

**అత్యధికంగా నారాయణగూడెం 95.28 శాతం**

**మునగాల ,డిసెంబర్ 15, ప్రభాతవార్త** ;మునగాల మండలంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 88.78 పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ముకుందాపురం 86.84 , నరసింహపురం 90.66 , కృష్ణానగర్ 82.43 , ఆకు పాముల 89.61 , నారాయణ గూడెం 95.28 , కృష్ణానగర్ 93.84 శాతం, బరాకతి గూడెం 90.06 , కలకోవా 90.63 , మునగాల 81.49 శాతం ,గణపవరం 92.15 , తిమ్మారెడ్డి గూడెం 91.45 , కొక్కిరేణి 90.5 , మాధవరం 90.11 ,నేలమర్రి 86.31 , తాడువాయి 93.31 , వెంకటరాంపురం 90. 40 శాతం, విజయరాఘవపురం 89.43 , సీతానగరం 84.56 రేపాల 89.46 జగన్నాధపురం 91.42 శాతం నారాయణ గూడెం 91.03 ఈదుల వాగు తండా ఏకగ్రీవ గ్రామపంచాయతీ, లతోపాటు మండల వ్యాప్తంగా అత్యధికంగా నారాయణగూడెం లో 95.28 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మునగాల మండల కేంద్రంలో ఉత్కంఠ గా ఎన్నికల లెక్కింపు రాత్రికి చేరడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల మూడు ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. కౌంటింగ్ విధానంలో తేడా ఉందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి లెక్కింపు అభ్యంతరాల పై రిటర్నింగ్ అధికారికి విన్నవించుకున్నప్పటికీ బేకాతరు చేయడం విశేషం. అధికారి తీరు పై విస్మయానికి గురై నిరాశ్త తో ఇంటికి వెళ్లారు. దీంతో గ్రామంలోని ఓటర్లలో పలు రకాల అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

## అమరజీవి ఆశయ సాధనకు కృషి చేయాలి..



**కోదాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయంలో, పట్టణ ప్రధాన రహదారిపై గల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజులపాటు ఆమరణ దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అన్నారు. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధ్యం కానిదంటూ ఏదీ లేదని నిరూపించిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు వెంపటి మధు, చల్లా ప్రకాష్, యిమ్మడి రమేష్, గరిని శ్రీధర్, వందిరి సత్యనారాయణ, ఇరుకుల చెన్నకేశవరావు, ఒరుగంటి ప్రభాకర్, యాద సుధాకర్, ఒరుగంటి పాండు, గాదంశెట్టి శ్రీనివాసరావు, వంగవీటి నాగరాజు, బెల్లదే భరత్, యిమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, ఇమ్మడి సతీష్, కం దిబండ ఉపేందర్, వంగవీటి లోకేష్, చల్లా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల సర్పంచ్ ఫలితాల ప్రకటనలో అధికార దుర్వినియోగం

**అక్రమ మార్గంలో అర్థరాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటించడం అన్యాయం**

**రీకౌంటింగ్ కు అవకాశం ఇవ్వకపోవడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్..**

**మునగాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మునగాల గ్రామపంచాయతీకి గత ఆదివారం జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి విజయంసాధించినప్పటికీ కావాలని డబ్బు అధికారబలంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ద్వారా స్థానిక ఎన్నికల అధికారితో ఫోన్లో రాయబారాలు నడిపి అక్రమంగా అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటి ప్రమీల ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ విమర్శించారు, సోమవారం మండల కేంద్రంలోని




స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎన్నిక లసందర్భంగా గ్రామ ప్రజలు ఇచ్చిన ప్రజాతీర్పును గౌరవించకుండా అడ్డదారుల్లో అధికారంకోసం ఆరులువాస్తూ ఓడిపోతున్నామని ముందే గ్రహించి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దింపి స్థానిక బిఆర్ఎస్ పార్టీనాయకులన్యాయసమ్మతమైన రీకౌంటింగ్ నిర్వహణ నియమ నిబంధనలు కూడా పక్కనపెట్టి అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు సైతం దాసోహమై పోయారన్నారు. అందరూ కలిసి అడ్డదారుల్లో అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లు ప్రకటించుకోవడం ప్రజాస్వామ్యాన్ని ప్రజలు వినియోగించుకున్న ఓటు హక్కును దుర్వినియోగం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మునగాల గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఎన్నికల తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రజాక్షేత్రంలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని తమ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి నైతికంగా విజయం సాధించిన అధికార దుర్వినియోగం తో కాంగ్రెస్ పార్టీ సర్పంచి గా గెలిచినట్లు ప్రకటించుకున్న విధానంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఎన్నికల ఫలితాల రీకౌంటింగ్ నిర్వహణకు న్యాయపోరాటం చేస్తామని వారు తెలిపారు, ఈ సమావేశంలో మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, పార్టీ నాయకులు ఎల్ పి రామయ్య, వేట శివాజీ,దొంగరి శ్రీను,వసంత కుమార్, అమర్నాథ్, మనోజ్, నల్లపాటి నాగరాజు, జానీ, సైదా, నాగబాబు, గట్టు గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిర్వహణకు పటిష్ట బందోబస్తు

**హుజూర్ నగర్ క్రైమ్ , ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతి ఓటర్ తమయొక్క ఓటు హక్కును వినియోగించుకొనే లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని హుజూర్ నగర్ సిఐ. జి . చరమందరాజు కోరారు . మూడో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో ఉన్న 5 మండలాల్లో ని 96 గ్రామపం చాయతీలకు ఈ నెల 17 న ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు . ఈ ఎన్నికల్లో ఎలాంటి ఘటనలు జరగకుం డా ఎన్నికలు నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సి ఐ తెలిపారు . ఎటువంటి ఘర్షన లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాలతో సర్కిల్ పరిధిలో బెల్టు షాపు లు నిర్వహిస్తున్న 46 మందిపై కేసులు నమోదు చేసి వారి వద్దనుండి రూ. 1,94,188 ల విలువైన 409 లీటర్ల మద్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు . సర్కిల్ పరిధిలో ని 5 మండలాల్లో 43 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి ఆయా గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తున్న 368 మంది ని గుర్తించి వారిని ఆయా మండల తహశీల్దార్ ల ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు తెలిపారు . లైసెన్స్ ఉన్న 27 తుపాకులు స్వాదీనంచేసుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిపాజిట్ చేసినట్లు చెప్పారు .ఎన్నికలు జరిగే 48 గంటల ముందు నుంచే ప్రచారం నిలిపి వేయాలని కోరారు . ఎన్నికల తరువాత గెలుపొందిన అభ్యర్థులు ర్యాలీ లు నిర్వహించవద్దని సూచించారు . ఆయా గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా ఉండి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.

## మున్సిపాలిటీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 15**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది అందరికీ మొబైల్ ఎఐ ( ఆప్టికల్ ) ఇంటజేషన్ ఎక్స్ రే స్క్రీనింగ్ మరియు సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ఈ రోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఎక్స్ రే పరీక్షలు, టీబీ స్క్రీనింగ్, రక్తపోటు. బిపి , షుగర్ (డయాబెటిస్)తో పాటు ఇతర అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించగా, పరీక్షల్లో ఏవైనా వ్యాధులు నిర్ధారణ అయిన వారికి తక్షణమే అవసరమైన మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చింత వేణు మాట్లాడుతూ, మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం పరిరక్షి ంచడమే మున్సిపాలిటీ యొక్క ప్రధాన బాధ్యత అని, సిబ్బంది ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇటువంటి ఆరోగ్య పరీక్షా కార్యక్రమాలను



భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ శ్రీ డాక్టర్. హరీష్ (బస్తి ధవాఖాన ), శ్రీనివాస్ టీబీ డిస్టిక్ కోఆర్డినేటర్ ,జీవన కుమార్ సూపర్ వైజర్ లెనిన్ ్ల రే టెక్నీషియన్ , లింగయ్య ,గంగబాయి ,తిరుమలాచారి యు ఎఫ్ డబ్ల్యు సి ల తో సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ సిబ్బందిలో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో పాటు, ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించి చికిత్స అందించడానికి అవకాశం కలిగిందని పురపాలక కమిషనర్ చింత వేణు తెలిపారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**గుర్రంపోడు, ప్రభాతవార్త, డిసెంబర్ 15 :**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత అన్నారు. సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గుర్రంపోడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కుప్ప అమరేందర్ గౌడ్ ను అధిక మెజారితో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు భరోసా, సన్న బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే గ్రామాలు అభివృద్ధిలో వెనుకబాటుకు గురవుతాయని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జానా రెడ్డి గారి సారథ్యంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, కుప్ప రాములు, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, జాలచిన సత్తయ్య, షేక్ సయ్యద్ మియా, పగిళ్ల లాలయ్య, కుప్ప సురేందర్, రేపాక లింగయ్య, మండలి లింగయ్య, మేడి వెంకన్న, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల వేగుచుక్క సిఐటి

### యుజాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**బొట్ల చక్రపాణి పిలుపుడిసెంబర్ 15, ప్రభాతవార్త,**

హన్మకొండ టౌన్ :దేశంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే వేగుచుక్క సిఐటియు అని డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల జయప్రదం సూచికగా పరకాలలో సిఐటియు జెండాను దుప్పటి రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన పోరాటాల వేగుచుక్క సిఐటియు అని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మికులను యజమానులకు కట్టు బానిసలు లాగా మార్చే విధంగా మారుస్తున్నారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మౌలిక సూత్రాలైన లౌకిక సామ్యవాద తొలగించి కుల మత వైశ్యామ్యాలు సృష్టించి ప్రజల మధ్య చిలుక తీసుకొస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ విధానాల పైన ఈ మహాసభలో చర్చించి కార్మిక హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు చక్రపాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలిఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొచ్చు ఆదామ్, ఇటికాల రమేష్, భద్రయ్య, సాంబయ్య, వెంకట్, సామేలు, మొగిలి, వేణు భయ్యా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిల భారత మహాసభలు.



**ిసెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. మూడు సంవత్సరాలకి ఒకసారి జరిగే మహాసభల్లో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నారు.. దీనిని పురస్కరించుకొని సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా డిసెంబర్ 15న ఈరోజు వాడవాడలా, ఇంటింటా, యూనియన్ లో సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగినది. అందులో భాగంగా ఎన్పిడీసీఎల్ కంపెనీ ఆఫీస్ స్టోర్స్ నందు సిఐటియు ఆధ్వర్యంలో జెండాను సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి అప్పాజీ వాణి అధ్యక్షతన వహించరూ . అనంతరం కార్మికులను ఉద్దేశించి రాగుల రమేష్ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత 18 మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు కొనసాగుతాయని ఈ మహాసభ ప్రధాన ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి, కార్మికులు చేసే పని గంటలను 8 గంటల నుండి 12 గంటలకు పెంచి కార్మికుల కష్టార్జితాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా తీసుకొచ్చారని, లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా యావత్ కార్మికులు కానీ ఇతర కార్మిక యూనియన్ అన్ని ఐక్యంగా కూడగట్టి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలని రూపొందించేందుకు సాగుతున్న దేశంలో కార్మికులందరికీ సిఐటియు అండగా ఉండి ఉద్యమిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోడులను అమలు చేయడానికి మానుకొని పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ...ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కత్తెర్ల నాగేశ్వరరావు, కాసబోయిన విజయరాజ్, గోషిక రాజు, డి కుమార్, ఎల్ గణేష్, జి రమేష్, వి నరేష్, ఎన్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**నాగార్జున సాగర్ వార్త**

## భగవద్గీతలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గురువుకు సన్మానం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త;**



జిల్లా కేంద్రము కు చెందిన భగవద్గీత గోల్డ్ మెడలిస్ట్ బోనగిరి నాగలక్ష్మి ్మనీ శిష్యులు తమకు చదువు చెప్పిన గురువు ను సన్మానించి గురు భక్తిని చాటుకున్నారు. సోమవారం శ్రీ గీతా మందిరం లో శిష్యులు రాజేశ్వరి, కృష్ణవేణి, మాధవి ,రాజకుమారి, కే.కృష్ణవేణి ,కిరణ్మయి లు భగవద్గీతలో గోల్డ్ మెడల్ సాధించి మైసూర్ సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారంఏకాదశి సందర్భముగా శ్రీ భగవద్గీత మందిరములో తన గురువు నాగ లక్ష్మీ ్మని ఘనంగా సన్మానించుకొన్నారు. సామూహికంగా భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే స్వప్న, వి మాధవి, ఆర్ రజిని, సిహెచ్ స్వాతి ,నూక ముత్యాలమ్మ, నీరజ సుజాత రాధిక రాజేశ్వరి మీలాశ్రీదేవి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన ఆటో డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి

**డిసెంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :డిసెంబర్**

14 వ తారీకు ఆదివారం రోజున మహబూబాబాద్ బస్ స్టేషన్ లో భూక్య సుధాకర్ అనే డ్రైవర్ ఇల్లందు ప్లాట్ ఫామ్ పై బస్సు నిలిపి టైర్లలో గాలి చెక్ చేయుచుండగా ఫారుక్ అనే ఆటో డ్రైవర్ సుధాకర్ కు ఆటో తగిలించగా ఇదేమిటని ప్రశ్నించిందుకు, నన్నే ప్రశ్నిస్తావా ? అని ఆటో డ్రైవర్ బస్సు డ్రైవర్ పై నా నా దుర్భాషలాడుతూ దాడి చేసినాడు. దీనివలన డ్రైవరు చెవి నుండి రక్తస్రావం జరిగి, చెవి కర్ణభేరి పూర్తిగా దెబ్బతిని ఉన్నట్లుగా డాక్టర్ రిపోర్ట్ లో వచ్చింది. అతనిని హైదరాబాదులోని ఆర్టీసీ తార్నాక ఆస్పత్రిలో ట్రీట్మెంట్ కొరకు అడ్మిట్ చేయించడం జరిగింది. కావున ఈ దాడిని తీవ్రమైన విషయంగా మేము పరిగణిస్తున్నాం. ఈ దాడిని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గా గూడెల్లి దేవేందర్, మరియు కొత్త నాగయ్య తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఆటో డ్రైవర్ మహమ్మద్ ఫరూక్ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ ని మరియు పోలీస్ అధికారులను కోరుతున్నాము అని అన్నారు. మహబూబాబాద్ బస్ స్టేషన్ నుండి ఇన్ గేట్, అవుట్ గేట్ ద్వారా ప్రైవేట్ వాహనాల రాకపోకలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గేదెలు, బైకులు, ట్రాక్టర్లు, కార్లు, మరియు ఆటోలు రాకపోకల వలన ఆర్టీసీ సిబ్బంది భయంతో తమ విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కూడా ఆర్టీసీ సిబ్బందిపై ఆటో డ్రైవర్లు దాడి చేయడం జరిగింది. కావున తక్షణమే ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఇద్దరు సెక్యూరిటీ గాడ్స్ నియమించి రెండు గేట్ల వద్ద సరైన కాపలా ఉంచినట్లయితే వాహన రాకపోకలు నియంత్రించవచ్చు అని అన్నారు. కావున ఆర్టీసీ సిబ్బంది రక్షణ కొరకు మరియు తమ డ్యూటీలను సాఫీగా కొనసాగించుటకై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేయుచున్నాము అని అన్నారు. అంతేకాకుండా ఈ కేసు విషయమై పోలీస్ వారితో నిందితుడిపై సరైన చట్టపరమైన చర్యలు తీసుకునుటకు చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని మేము కోరుచున్నాము అని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ను, పోలీస్ సిబ్బందిని ఒక ప్రకటనలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గూడెల్లి దేవేందర్, కొత్త నాగయ్యలు ఒక ప్రకటనలో కోరారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు.... కరెంటు తీగలను అల్లుకున్న తీగ మొక్కలు, కంపచెట్లు.



**చండూరు రూరల్ ,15 డిసెంబర్ ప్రభాత వార్త:**

చండూరు మండల పరిధిలో గల నేర్మట గ్రామంలోని 9వ వార్డులో కరెంటు తీగల చుట్టూ తీగ జాతి మొక్కలు, గుబురుగా పెరిగిన కంపచెట్లతో ప్రమాదకరంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురు గాలులు వీచినప్పుడు విద్యుత్ తీగలు ఒకదానికొకటి రాపిడి జరిపి నిప్పురవ్వలు చెలరేగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. వర్షం వస్తే ఎప్పుడు ఏం జరుగుతుందోనని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. కరెంటు తీగలకు వేలాడుతున్న పిచ్చి తీగలు కరెంటు వైర్ల చుట్టూ అల్లుకున్నాయి. వర్షం వస్తుందంటే చిన్నపిల్లలు ఆ చెట్ల దగ్గరకు పోతే ఏమవుతుందోనని ఆ కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారు. కాలనీల మధ్యలో కరెంటు తీగలు తీగ మొక్కలతో గుబురుగా పెరిగిన కంప చెట్లతో మూసుకపోయాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కరెంటు తీగలకు అల్లుకున్న తీగ మొక్కలను, కంప చెట్లను తొలగించాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కన్నుల పండుగగా చెన్నకేశవ స్వామి కళ్యాణం



**మర్రిగూడ/ (గట్టుప్పల్), డిసెంబర్ 15ప్రభాతవా ర్త**

గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామంలో పెద్దమ్మ గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీ గోదా సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ



లక్ష్మీ గోదాదేవి సమేత చెన్నకేశవ స్వామికి వేద పండితులు బ్రాహ్మణ శ్రీ మాడా పాపయ్య శర్మ, పవన్ శర్మల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వర్కాల అశోక్, ఆలయ చైర్మన్ గుర్రం సతీష్ చంద్ర, రవికుమార్, విజయ రంగారావు, గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, గిరి నరసింహాతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం

**మర్రిగూడ /మునుగోడు, డిసెంబర్ 15 ప్రభాతవా**

తెలంగాణ తొలి విడత ఎన్నికల్లో నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన చెన్నగోని కాటమరాజు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వంతు సహాయంగా మృతుని కుటుంబానికి రూ.50,000/ నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పర్తి గ్రామ నూతన సర్పంచ్ చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, బొజ్జ శ్రీనివాస్, కిష్టాపురం మాజీ ఉపసర్పంచ్ ఆకుల అనిల్, ఆకుల లింగస్వామి, బాకీ శ్రీకాంత్, అంతటి అంజయ్య గౌడ్, రేవల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ మహాసభలు జయప్రదం చేయండి



**నాంపల్లి,15 డిసెంబర్, ప్రభాతవార్త:**

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈనెల 31, జనవరి 1, 2, 3,4, తేదీలలో విశాఖపట్నంలో జరుగునున్నాయని, ఈ మహాసభలు జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాడవాడనా సిఐటియు కార్యకర్తలు ఎండపై జెండా ఆవిష్కరణలు చేశారు. అదే సందర్భంగా నాంపల్లి సిఐటియు మండల కార్యాలయం ముందు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత గారు జెండా ఆవిష్కరణ చేయడం చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి, మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది సిఐటియు అని అన్నారు. సిఐటియు కేవలం కార్మికుల హక్కులే కాకుండా రైతాంగం వ్యవసాయ కార్మికులు సామాజిక సంఘాల పోరాటాలకు సంఘీభావంగా అండగా నిలుస్తుందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుందన్నారు .ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పార్లమెంటులో చట్టం తెచ్చి నాలుగు లేబర్ కోడ్లను అమలుకు ప్రయత్నిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్మిక పోరాటాలు ఫలితంగా వాటిని నివారించుగలుగుతున్నామని తెలిపారు. కానీ మోడీ సర్కార్ కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను సార్వభౌమత్వాన్ని తా కట్టు పెడుతుందని వారు ఆందోళన చెందారు. భవిష్యత్ పోరాటాలకు విశా ఖ పట్టణంలో జరిగే ఆలిండియా మహాసభలు మరిన్ని పోరాటాలకు రూపకల్పనగా నిలుస్తాదని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, బూడిగ యాదగిరి, ఆశా వర్కర్స్ యూనియన్ మండల్ నాయకురాలు కోరే లలిత, ఏదులళ్ళ కవిత, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు అబ్బనబోయిన వెంకటయ్య, నాంపల్లి నరేష్, జుంకీలాల్, రవితేజ, బిక్షమయ్య, వట్టి కోటి వెంకటయ్య, నాంపల్లి వెంకటయ్య, కొమ్ము కొండల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లే సుప్రీమ్

**నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

గ్రామానికి సంబంధించిన సర్వాధికారాలు పంచాయతీవే. గ్రామ పంచాయతీలలో సర్పంచే సుప్రీం. గ్రామ సభల తీర్మానాలే శాసనాలు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు విశాలమైన అధికారాలు కల్పించాయి ప్రభుత్వాలు. దీంతో స్వయం పాలన మరింత దగ్గరైంది. దీంతో అభివృద్ధి వేదికగా గ్రామ పంచాయతీ పని చేయాల్సి ఉంటుంది. గ్రామాలలో రోడ్లు, పారిశుద్ధం, నీటి సరఫరా, వీధి దీపాలు వంటి సేవల సమన్వయం గ్రామ పంచాయతీ సమావేశాలలో జరుగుతుంది. సర్పంచ్ అధ్యక్షతన తీసుకునే నిర్ణయాలు గ్రామ చట్టాలుగా అమలవుతాయి.




## సీఐటీయూ జెండా ఆవిష్కరణ

**మర్రిగూడ, డిసెంబర్ 15:ప్రభాతవా**



సీఐటీయూ అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నం నగరంలో ఈ నెల డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు జరగనున్న సందర్భంగా, తెలంగాణ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నా యి. ఈ కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలో సీఐటీయూ నాయకులు, కార్మికుల ఇండ్లపై మరియు కార్మికుల పని ప్రదేశాల్లో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఇందుర్తి గ్రామంలో నా ఇంటిపై సీఐటీయూ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు కొనసాగిస్తామని, కార్పొరేట్ మతోన్మాద విధానాలతో కార్మికుల మధ్య చిచ్చు పెట్టే బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరిచి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 22న తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ జీవోలు పూర్తిగా కార్మిక వ్యతిరేకమైనవని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యానికి ముందు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బీఆర్ఎస్ అభ్యర్థి చెనగొని కాటంరాజు మృతి

**మర్రిగూడ/మునుగోడు డిసెంబర్ 15 ప్రభాతవా**



మ్మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి చెనగొని కాటంరాజు గుండెపోటుతో మృతి చెందారు. ఈ ఘటన పార్టీ శ్రేణులను తీవ్రంగా కలిచివేసింది. కాటంరాజు మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషిని మరిచిపోలేమని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాటంరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దహన సంస్కారాల కార్యక్రమాలకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం, మండల నాయకులు మదనబోయిన పరమేష్, సర్పంచ్ గజ్జల బాలరాజు, నంది పాటి వెంకన్న, పూల వెంకన్నతో పాటు మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**చిట్యాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ వివిధ సంఘాల లో పని చేసే కార్మికులకు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభల సందర్భంగా చిట్యాల లో సోమవారం నాడు ఏర్పాటు చేసిన సంఘం జెండా ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు ఎన్నో రకాల పోరాటాలు చేసి, సాధించుకున్న కార్మిక చట్టాలను ఎనిమిది గంటల పనిని పన్నెండు గంటల పని దినాల విధానాన్ని అమలు చేయడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కొంత మంది సిఐటియు నాయకుల ఇండ్ల మీద జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, రుద్రవరం నర్సింహా, ఏళ్ల మారయ్య, గోధుమ గడ్డ వెంకట్ రెడ్డి, జిట్ట స్వామి, పోకల ముత్తయ్య, మీసాల కిషన్, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చనగాని పిచ్చమ్మ పార్థివ దేహానికి నివాళులు

**మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్**



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 15** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డు లో చనగాని పిచ్చమ్మ మరణించారు వారి పార్థీవ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్ ,20వ వార్డు కౌన్సిలర్ చౌగోని సైదులు మాజీ వార్డు మెంబర్ గంగాధర పద్మ, కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు చౌగోని వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లెబోయినా దశరథ డైరెక్టర్ లు తండు వెంకటేశ్వర్లు గౌడ్, బొప్పని సైదులు మరియు కోడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15**

ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వాము చేయ కుండా గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నూతన సర్పంచిగా ఎన్నికైన జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు సోమ వారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతి రామ లింగేశ్వర స్వామి దేవాలయం ప్రాతకాల పూజలు అనంతరం నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ చైర్మన్ పుల్లల శ్రీనివాస్ మంగమ్మ ధర్మకర్తలు ఆయనను అభినందించి శాలువాలతో సన్మానించారు కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జేరిపోతుల పద్మ కర్నాటి రమాదేవి యాద వెంకన్న తడకమళ్ళ రాంబాబు రఘు శోభారాణి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు



# మాలదారుల స్వాములకు అన్నదానం చేయడం మహాభాగ్యం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 15**



నకిరేకల్ మండల కేంద్రంలోని పన్నాలగూడెంలోని పెద్ద చెరువు పక్కన శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదానం చేపట్టారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వాము లు శివ స్వాములు మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు సహకారంతో నిత్య అన్న ప్రసాద వితరణ చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘునందన్ రెడ్డి అన్నారు కేతపల్లి మండలం ఇనుపాముల వాస్తవ్యులు ఎన్. ఆర్ ఐ. జ్వాల అరవింద్ రెడ్డి తల్లి పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి ఆరాల వెంకటేశ్వర్ స్వామి నారి రామచంద్రస్వామి శేషరాజుపల్లి వీరస్వామి గోపిశెట్టి గిరి స్వామి రాజు స్వామి రావిరాల దయాకర్ స్వామి శ్రీనివాస్ రెడ్డి స్వామి లక్ష్మీకాంత స్వామి సిగ శ్రీనివాస్ స్వామి నడికుడి సురేష్ స్వామి లక్ష్మీనారాయణ స్వామి సంజీవరెడ్డి స్వామి స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నూతన సర్పంచుకు ఘన సన్మానం

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15**



మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ లో నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భరత్ కుమార్ ఘన విజయం సాధించారు. గ్రామం అంతట నూతన సర్పంచుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం చెరువుగట్టు దేవాలయం మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సన్మానం చేసిన వారిలో మేడబోయిన ఐలయ్య, తండ సైదులు,గట్టిగుడ్ల యాదగిరి, గంధ మల్ల రాజేష్, మేడబోయిన కార్తీక్,గటిగుండ్ల శివకుమార్,ఓరుగంటి రాజు తదితరులు ఉన్నారు.

# చిన్నారులతో కలిసి విజయోత్సవాలు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15 తమ** పాఠశాలకు ఎల్లవేళలా అండ దండగా ఉండి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందు నిలబడిన మట్టిపల్లి శ్రీనివాస్ 13వ వార్డు సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వార్డులోని అమ్మ ఒడి ప్లే స్కూల్ నిర్వాహకులు సోమవారం ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విజయోత్సవాలు నిర్వహించుకున్నారు. అందరికీ కేక్ అందించి వారితో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ పదవులతో సంబంధం లేకుండా ఎప్పుడు ఎటువంటి అవసరమైన నేనున్నానంటూ ముందుండే శ్రీనివాస్ వార్డు అభివృద్ధికి మరింతగా కృషిచేసి మున్ముందు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును జయప్రదం చేయాలి

**యానాల ప్రభాకర్ రెడ్డి**



**కట్టంగూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త,** ఈ నెల 23న నకిరేకల్ లో నిర్వహించే మహాత్మాగాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానల ప్రభాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని సాందీపని పాఠశాలలో గాంధీ గ్లోబల్ ఫ్యామీలీ ప్రతినిధులతో కలిసి 50వ స్వర్ణోత్స వాల సందర్భంగా గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గాంధీజీ స్వర్ణోత్స వాల కార్యక్రమంలో భాగంగా పలు సాంస్క ృతిక కార్యక్రమాలు. ఉత్తమ రైతు దంపతులకు పుడమిపుత్ర అవార్డులు, కుల వృత్తుల ప్రదర్శన, ఎద్దు గానుగ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వ హించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ పుచ్చకాలయ వెంకటరెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, జటావత్ జవహర్లాల్ నాయక్, ఐతగోని లక్ష్మినారాయణ, యర్కల సత్తయ్య, గట్టిగొర్ల యాదగిరి, కల్లూరి వెంకటేశ్వర్లు, కానుగు శ్రీను, రెడ్డిపల్లి శంకర్ ఉన్నారు.

# నమ్మిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15**



ఇటీవలి నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా ఒక బీసీ అభ్యర్థి ఓడించడానికి అధికార పార్టీ అండదండలు ఉన్న నాయ కులు, ప్రత్యర్థి కి సంబంధించిన సభ్యులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా తనకు తోడుగా ఉన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్ గా పోటీ చేసి పరాజయం పొందిన అభ్యర్థి. మండలంలోని చిప్పలపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా బత్తిని రమేష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే కొందరు ధన బలంతో,అధికారం పార్టీ బలంతో విభిన్నమైన ప్రలోభాలకు ఓటర్లను గురి చేసినప్పటికీ ఆయనను నమ్మి తన వెంట ఉండి తనకు ఓటేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు రమేష్. కేవలం 29 ఓట్లతో పరాజయం పొందినా,వ్యక్తి పరంగా ఇది తనకు ఘనవిజయమని ఆయన అన్నారు. తనకు ఓటేసి న ప్రతి ఓటరుకు,ప్రతి నాయకుడికి, వెంట నడిచిన ప్రతి కార్యకర్తకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వారి సమస్యలు ఏవైనా వాటి పరిష్కారానికి పూర్తి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# తాము పంచిన డబ్బులకు న్యాయం చేయలేదని గ్రామస్తులపై వింత నిరసన

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15** నార్కట్ పల్లి మండలం ఔరావాణి గ్రామంలో చోటు చేసుకుంటున్న వింత ఘటన అందరిలో ఆలోచన రేకెత్తిస్తోంది. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కల్లూరి బాలరాజు ఓడిపోవడంతో ఆయన దేవుని ఫోటో తో తను, తన భార్య పురుగుల మందు డబ్బా పట్టుకొని ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటుకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలనిఅభ్యర్థన చేస్తున్నారు.గ్రామంలో 1577 ఓట్ల ఉండగా 1494 ఓట్లు పోలైనవి. కాగా బి ఆర్ ఎస్ అభ్యర్థిపై 448 ఓట్లతో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి జక్కలి పరమేష్ గెలుపొందారు.

నల్లగొండ వార్త

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా దుబ్బ సాత్విక

**నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు**

**తల్లి ఆశయాలను కొనసాగించేందుకు ముందుకు వచ్చిన సాత్విక**



**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 15** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నల్లగొండ పట్టణానికి చెందిన దుబ్బ సాత్వికను నియమించారుఈ మేరకు సోమవారం మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావులు నియామక పత్రాన్ని అందజేశారు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలైనా దుబ్బ రూపఅశోక్ సుందర్ గత నెలలో మృతి చెందిన విషయం తెలిసిందే ఆమె కూతురు సాత్వికకు రాజకీయాలపై ఆసక్తి ఉండడంతో ఆమెకు మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించారు. తల్లి ఆశయాలను కొనసాగించాలని సంకల్పంతో సాత్విక రాజకీయాల్లోకి అడుగుపెట్టడం అందరికీ ప్రేరణగా నిలిచిందని ఈ సందర్భంగా వారు తెలిపారు దుబ్బ రూప మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,ఆమె ఆశయాలను నెరవేర్చడం కోసం సాత్విక మహిళా కాంగ్రెస్ లో పని చేయడం అభినందన నియమని అన్నారు. యువతకు ముఖ్యంగా యువ మహిళలకు అవకాశాలు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ యువతరానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటే దేశంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. దుబ్బ సాత్వికకు కాంగ్రెస్ పార్టీ, మహిళా కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ప్రోత్సహించి సహకరించాలని కోరారుమహిళా కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవికి ఈ సందర్భంగా సాత్విక కృతజ్ఞతలు తెలిపారుమహిళా కాంగ్రెస్ ఏ కార్యక్రమం చేపట్టిన విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారుకాగా, సాత్విక తండ్రి దుబ్బ అశోక్ సుందర్ రెండుసార్లు కౌన్సిలర్ గా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కూడా పని చేశారు.. అదేవిధంగా విళీగే తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కూడా చేశారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తున్నారు

## పంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

**ఈనెల 20న పదవీ ప్రమాణం..**

**అదేరోజు తొలి పంచాయతీ సమావేశం**

**చిట్యాల రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు విడతల్లో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గాలు ఈనెల 20న అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నాయి. అదేరోజు అన్ని గ్రామ పంచాయతీల్లో తొలి సమావేశాన్ని నిర్వహించి సర్పంచులు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. తొలి విడత పంచాయతీ ఎన్నికలు ఈనెల 11న, రెండో విడత 14న నిర్వహించారు. పోలింగ్ నిర్వహించిన రోజునే ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించారు. మూడోవిడత పోలింగ్ ఈనెల 17న నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మూడు విడతల పోలింగ్ పూర్తయిన అనంతరం రెండు రోజుల విరామం తర్వాత ఒకే రోజు నూతన పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 33 మండలాల్లో 1,782 మంది సర్పంచులు, 15,586 మంది వార్డు సభ్యులు



ఈనెల 20న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నూతన పాలకవర్గాలు ఆ రోజు నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు.

**పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం...**

ఈనెల 20న అన్ని గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత ప్రమాణపత్రంపై సంతకం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## శబరిమలైకు పాదయాత్ర ప్రారంభించిన స్వాములు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15



మండలం రోజు అయ్యప్ప మాలలు ధరించి కట్టిన నియమాలను తూచా తప్పకుండా ఏకాగ్రతతో స్వామిని కొలుచుకున్న భక్తులు శబరిమల ఇచ్చే స్వామిని దర్శించడంతో వారి దీక్ష పూర్తవుతుంది. నార్కెట్పల్లి పట్టణ కేంద్రం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం వందల సంఖ్యలో భక్తులు మాలధరణం చేసుకొని నిష్టతో స్వామివారిని కొలుచుకుంటున్నారు. కొంతమంది భక్తులు తమ దీక్ష కాలం పూర్తవడంతో స్వామి సన్నిధిలో పడిపూజ నిర్వహించడం ఘనంగా ఇరుముడులు కట్టుకొని స్వామివారి దర్శనానికి పయనమయ్యారు. ఆదివారం పంబా నదిలో పవిత్ర స్నానమాచరించి స్వామిని భక్తితో కొలుచుకుంటూ పేటతుల్లి ఆటలాడుతూ పాదయాత్రను ప్రారంభి ప్రారంభించారు. వీర్లు వ్యాపారవేత్తలు మండలానికి చెందిన పలువురు కన్నె స్వాములు, కత్తి స్వాములు, గురు స్వాములతో కలిసి పాదయాత్రలు ప్రారంభించారు. అందరూ బాగుండాలి, గ్రామం సుభిక్షంగా ఉండి సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

# గెలుపోటములు సహజమే ఓడినా ప్రజల్లోనే

**కట్టంగూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

అధునాతన టెక్నాలజీ రాకముందు గ్రామీణ రాజకీయ వ్యవస్థ ఇప్పుడున్న రాజకీయ వ్యవస్థకి చాలా వ్యత్యాసం ఉన్నది. గెలుపు ఓటములు సహజమే కానీ చివరివరకు కష్టపడి ఓడిపోతే ఆ బాధ ఎలా ఉంటుందో చెప్పలేము.. ఓటమినేది కచ్చితంగా ఒక గుణపాఠాన్ని నేర్పిస్తుంది. రాజకీయంలో ప్రతిసారి గెలవడం సాధ్యం కావచ్చు.. కాకపోవచ్చు. ఒక్కోసారి ఓడిపోవచ్చు.. తిరిగి మళ్లీ గెలవచ్చు. ప్రజలు నాయకుల పనితీరును వారు చేసిన ప్రతి విషయాన్ని సమీక్షించుకునే అవకాశాన్ని ఓటమి ద్వారానే కల్పిస్తారు. ప్రజలు ఎవరికి ఎప్పుడు అండగా ఉంటారో అనేది ఎవరు ఊహించలేని పరిస్థితులు ఉన్నాయి. గెలుపు ఓటమి సహజమే కానీ ప్రతి ఒక్కరు రాజకీయాలలో ఎందుకు ఉన్నామన్నది ఎప్పుడు మర్చిపోవద్దు, రాజకీయం అంటే పదవులు కాదు ప్రజాసేవ అని ప్రతి ఒక్కరు గుర్తెరగాలి..రాజకీయంలో ప్రజలు ఎప్పుడు మన వెంటే ఉంటారు మనం నమ్మిన నాయకులు మన వెంట ఉంటారు అనుకోవడం పొరపాటే అనేట్లుగా ఉంటారు కొందరు నాయకులు. వెనకే ఉంటారు. నువ్వే గెలుస్తావు అంటారు. ఇచ్చిన తాయిలాలు పుచ్చుకుంటారు. ఓటేసి ఫలితాలు వచ్చిన రోజు మన అనుకున్న వ్యక్తి ఎవరో తెలిసిపోతుంది. రాజకీయాల్లో కమ్యూనిటీ రాజకీయం కీలక పాత్ర పోషిస్తుంది. బయటికి ఏమో నువ్వే మా లీడర్ కులంతో నాకు పని లేదు మనం ఉన్న పార్టీనే నాకు ముఖ్యమని చెప్పి మన వెనుక కమ్యూనిటీ రాజకీయంలో కీలక పాత్ర పోషించే నాయకులు ఎంతో మంది ఉన్నారు. ఏది ఏమైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గెలుపు ఓటమి ఎవరికి శాశ్వతం కాదు పరిస్థితులు మనుషుల ప్రవర్తనను బట్టి గెలిచిన నాయకులు ఓడిన నాయకులు వారి ప్రవర్తనను బట్టి గెలుపోటములు లెక్కించబడతాయి. ఓడిపోయినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజల్లోనే ఉంటూ మనల్ని నమ్ముకున్న నాయకుల్లో మనోధైర్యాన్ని నింపుతూ గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిద్దాం అంటూ ముందుకు సాగాలి.





**ఓడినా ప్రజల మధ్యే ఉంటా:**

**అయితగోని విజయలక్ష్మీ నారాయణ,**

మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, ఈదులూరు నిస్వార్థంతో ప్రజా సేవ చేసాను. మన జీవితంలో ఏదో ఒక సమయంలో మనం కొంతమంది వ్యక్తులను నమ్మి గుడ్డిగా మోసపోతాము, నాకు కూడా అలాగే జరిగింది. నేను కూడా కొంతమంది చేతుల్లో మోసపోయా. ముందు నా గురించి చాలా మంచిగా మాట్లాడుతూ పక్కకు వెళ్ళగానే అదే వ్యక్తి ఎంతో చెడగా ఇతరులతో చెప్పేవారున్నారని తెలిసింది. నా వెంటే ఉంటూ కుట్రలు చేస్తున్నా గ్రహించలేక పోయాను. నా వెంటే ఉంటున్నట్లు నటించిన కొందరు నాయకులు కమ్యూనిటీ రాజకీయం పేరుతో నన్ను ఓడించడంలో విజయం సాధించారు. నా జీవితంలో ఎదురైనా ఒడిదుడుకులతో నేను ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. నా భార్య ఒక మారు ఎంపీటీసీగా, నేను రెండుసార్లు సర్పంచ్ గా పని చేశాను. ఈ ఓటమి గుణపాఠంగా భావిస్తా. ముందు



ముందు రాజకీయాల్లో ఎలా మెలగాలి ఎలా ప్రవర్తించాలి.. అనే విషయాలన్నీటిని సమీక్షించు కుంటా... ప్రజల మధ్యనే ఉంటూ నన్ను నమ్ముకున్న కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటా అంటూ అయితగోని నారాయణ అభిప్రాయపడ్డారు.

**గెలుపోటములు సహజమే:**

**పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్,**

**మాజీ ఎంపీటీసీ ఐటిపాముల.**

రాజకీయంలో గెలుపు.. ఓటమి అనేది సహజమే. గెలిస్తే పొంగిపోవడం, ఓడిపోతే కుంగిపోవడం చేయకూడదు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నా కొన్ని సందర్భాలతో గెలుపోటములు తారుమార య్యాయి. ప్రజల కోసం నేను పుట్టి పెరిగిన గ్రామం కోసం ఏదో ఒకటి చేయాలి.. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలి అనే ఉద్దేశంతోనే రాజకీయంలో ఉన్నాను. పదవుల కోసం ఏనాడు ప్రాకులాడలేదు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం గ్రామం కోసం నా శాయ శక్తుల కృషి చేస్తానని ఐటిపాముల గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.

**పోగుల సాయికుమార్ ...**

ప్రస్తుత రాజకీయాలు, డబ్బు... ప్రలోబాలు, వెన్నుపోటు రాజకీయం.. కమ్యూనిటీ రాజకీయం ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. రాజకీయాల్లో ప్రలోబాలే అభ్యర్థి గెలుపును ఓటమిని నిర్ణయిస్తున్నాయి. కానీ ఓటును అమ్ముకుంటే అభివృద్ధిని తాకట్టు పెట్టినట్లే, ఎప్పుడైతే నిజాయితీగా అభివృద్ధి కోసం కష్టపడే నాయకున్ని ఎన్నుకుంటారో అప్పుడు అభివృద్ధి జరుగుతుంది. ప్రలోభాలకు లొంగి ఓటేస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే. ప్రజలకోసం పనిచేసే నాయకున్ని ఎన్నుకోవాలని మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు పోగుల సాయికుమార్ అభిప్రాయపడ్డారు.

## పోచంపల్లి మండలంలో విజేతలు











భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలు మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు పోటాపోటీగా గెలుపొందడం జరిగింది, మండలంలో గెలుపొందిన అభ్యర్థులు ఇంద్రియాల దిరావత్ వెంకటేష్ నాయక్ (బిఆర్ఎస్), దంతూర్ గోరుగంటి సువర్ణ (కాంగ్రెస్),దేశ్ ముఖ్ దుర్గం జంగయ్య యాదవ్ (బిఆర్ఎస్),ధర్మారెడ్డి పల్లి సామ రవీందర్ రెడ్డి (బిఆర్ఎస్),పెద్ద రావులపల్లి మోటె బాలకృష్ణ(కాంగ్రెస్), శివారెడ్డి గూడెం బొక్క మల్లారెడ్డి (స్వతంత్ర),దోతీ గూడెం యాట జంగయ్య ముదిరాజ్(స్వతంత్ర),కప్రాయిపల్లి రాగీరు నర్మదా సత్యనారాయణ గౌడ్,(బిఆర్ఎస్) గౌస్ కొండ మునుకుంట్ల నరేష్ గౌడ్ (కాంగ్రెస్),అంతమ్మ గూడెం గుమ్మి జంగారెడ్డి (కాంగ్రెస్),జూలూరు కాసుల అంజయ్య గౌడ్ (కాంగ్రెస్),పెద్దగూడెం పక్కీరు లతా నర్సి రెడ్డి (కాంగ్రెస్),జూబ్లక్ పల్లి ఆర్ల కావ్య వెంకటేష్(బిఆర్ఎస్), జలాల్ పూర్ శాపాక లింగస్వామి (బిఆర్ఎస్),రామలింగంపల్లి మండల రేణమ్మ (బిఆర్ఎస్),మెహన్ నగర్ చిలువేరు లక్ష్మయ్య (బిఆర్ఎస్),జగత్ పల్లి ఇటమోని గీతా మహేందర్(కాంగ్రెస్), వంకమామిడి మచ్చ శ్రీనివాస్ (కాంగ్రెస్) కనుముక్కల చుక్క శోభశంకర్(కాంగ్రెస్). పిలాయిపల్లి పెరుమాండ్ల మహాలక్ష్మి (కాంగ్రెస్).భీమనపల్లి కర్నాటి వరలక్ష్మి పాండు (బిఆర్ఎస్).




## భూదాన్ పోచంపల్లి 22,23నాడు క్లాస్ మెట్స్.... నేడు సర్పంచులు..

..భూదాన్ పోచంపల్లి,డిసెంబర్ 15, ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబంలో జన్మించి పోచంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఇద్దరు విద్యార్థులు నేడు రెండు గ్రామాల సర్పంచులుగా గెలుపొందడం జరిగింది, మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 20092010 బ్యాచ్ కు చెందిన దిరావత్ వెంకటేష్ నాయక్ ఇంద్రియాల గ్రామ సర్పంచిగా గెలుపొందగా, శాపాక లింగస్వామి జలాల్ పూర్ గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగింది.

## రేపటి తుది విడత పోలింగ్ కు సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త;

రేపు నిర్వహించనున్న తుది విడత పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు.మూడవ విడత జరిగే చౌటుప్పల్,నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్ మండలలాల్లో కూడా సంబంధిత అధికారులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనిజిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం గ్రామపంచాయతి ఎన్నికల్లో భాగంగా మూడవ విడత ఎన్నికలు జరిగే గుండాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఉండాల్సిన సామాగ్రిని చెక్ లిస్ట్ వారీగా ఉన్నాయా లేదా అని చెక్ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ .ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామగ్రిని బూత్ ల వారీగా వేరు వేరుగా చేసి సిద్ధం చేసుకోవాలన్నారు.ఓటర్ల జాబితా వివరాలు సరిగా ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలన్నారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రతగా చెక్ చేసి ప్యాక్ చేయాలన్నారు. ముఖ్యంగా స్వస్తిక్ మార్క్ , సంబంధించిన గ్రామ పంచాయతీ స్టాంపులు అన్ని ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశారని అడిగి తెలుసుకున్నారు . రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్ణయం మేరకు ఎక్కువ ప్రతి మండలానికి ఒక పోలింగ్ లోకేషన్ చేసుకొని ప్లాస్టిక్ రహిత, గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలుగా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిందని, రానున్న కాలంలో కూడా గ్రామపంచాయతీలన్నీ ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీలు కావాలన్నారు. గ్రామాలన్నీ ఒక హరిత గ్రామాలుగా తయారు చేయాలని ఎక్కడ కూడా ప్లాస్టిక్ లేకుండా పోలింగ్ కేంద్రాలలో కొబ్బరి మట్టలు, అరిట ఆకులు, పూల కుండీలతో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం చేయడం జరిగిందన్నారు. పోలింగ్ విధులకు వచ్చిన సిబ్బందికి మంచి రుచి కరమైన భోజనం అందించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద కూడా వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామం అభివృద్ధి చేసే మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని అప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లాలో ఓటు అవగాహన చైతన్య కార్యక్రమాల వల్ల బొమ్మలరామారం, నారాయణపూర్ మండలాల్లో కొందరు మహిళా ఓటర్లు చైతన్యం కలిగి తమ ఓటును డబ్బులకు మద్యానికి అమ్ముకోబోమని బోర్డులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డి.ఆర్ డి.ఓ (గుండాల స్పెషల్ ఆఫీసర్) సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడండి

త్రిపురారం,డిసెంబర్ 15. ప్రభాతవార్త:.

కార్మిక హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వ నాలుగు నల్ల చట్టాలకు వ్యతిరేక ంగా కార్మిక,కర్షక ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సిఐటియు అఖిలభారత జాతీయ మహాసభల సన్నాక సమావేశంలో భాగంగా మండలంలోని పెద్ద దేవు లపల్లి రెడ్డీస్ లాబ్స్ వద్ద సిఐటి యు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి, వారి హక్కులను కాలరాసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని దానివల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మిక వ్యతిరేక కొత్త చట్టాలను బిజెపి రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, కేరళ ప్రభుత్వం ఆ చట్టాల అమలులో అడ్డుకుందన్నారు. అందు కొరకు ఐక్య పోరాటాలు చేయవలసిన ఆవశ్యకత ఉందని ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిస్ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులు ఎ. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రసాద్, రాములు, నాగేందర్, జనార్దన్, వెంకటేశులు రామాంజనేయులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

**ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

గుర్రంపోడు,ప్రభాతవార్త డిసెంబర్ 15:

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం3 వ విడత సర్పంచ్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గుర్రంపోడు మండలంలోని జిన్నాయి చింత,తానేదార్ పల్లి,మక్కపల్లి , పాశం వారి గూడెం,శాకాజిపురం(చింతగూడెం),కాల్వపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. సర్పంచ్ అభ్యర్థులను



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, మాజీ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

త్రిపురారం,డిసెంబర్ 15. ప్రభాతవార్త:.

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అధికారం గా భావించకుండా ప్రజాసేవగా భావించి ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం మీద చేసుకుని పల్లెల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు రాగడప, కాపువారిగూడెం, బొర్రాయిపాలెం గ్రామ సర్పంచులుగా బా రాస బలపరిచిన అభ్యర్థులు బైరం లక్ష్మీ కృష్ణ, పానుగోతు కృష్ణ, షేక్ సఫియా బేగం, రాయిన బో యిన పుల్లయ్య లు విజయం సాధించడంతో వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు అయ్యేంత వరకే రాజకీయాలని ఆ తర్వాత అందరూ శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా భాగస్వామ్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి విజయం సాధించిన పాలకపక్షాలు కృషి చేయాలన్నారు. బారాస హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని దానిని గాడిలో పెట్టేందుకు పారదర్శకంగా పనిచేసే ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని, ఆశలను వమ్ము చేయకుండా ఆదర్శవంతంగా పాలన అందించాలన్నారు. డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, పార్టీ మండల కమిటీ అడహా క్ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, బైరం కృష్ణ,శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దస్తగిరి, హనుమంతు నాయక్, రాయిన బోయిన వెంకన్న రేవూరి కోటయ్య తదితరులున్నారు.

# అందరి సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

సర్పంచ్ హైమానరసింహారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

గ్రామస్తుల, అందరి సమన్వయంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మిర్యాలగూడ మండలం జేత్యా తండా సర్పంచ్ పాశం హైమానర్సింహ రెడ్డి అన్నారు. బీ ఆర్ ఎస్ బలపరిచిన సర్పంచ్ గెలిచిన సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. బీ ఆర్ ఎస్ తరఫున సర్పంచ్ గా గెలిచిన హైమ నర్సింహ రెడ్డి దంపతులకు, ఉప సర్పంచ్ చిర్ర మల్లేష్ యాదవ్ లకు మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## గ్రామాల అభివృద్ధికి కంకణబద్దులు కావాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లుగా వార్డు మెంబర్లు గా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు గ్రామాల అభివృద్ధికి కంకణబద్దులు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఆకాంక్షి ంచారు. విజేతలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, జప్తివీరప్పగూడెం సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ల తో పాటుమాజీ ఎంపీపీ జిందా మాజీ ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారి చలపతిరావు, నాయకులు పేలపోలు సైదయ్య, కర్రేవుల చినపిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వేములపల్లి మండలం అన్నపరెడ్డిగూడెం సర్పంచ్ చల్ల శ్రీదేవి శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ని కలవగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



# బీఆర్ఎస్ గెలుపు కాంగ్రెస్ అరాచక పాలనకు చెంపపెట్టు

మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీస్థాయిలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కాంగ్రెస్ అరాచక పాలనకు చెంపపెట్టు అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు అన్నారు. సర్పంచ్లుగా వార్డుమెంబర్లుగా టిఆర్ఎస్ తరపున గెలిచిన వారిని సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విజేతలు గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని, ఇదే స్ఫూర్తితో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ తరపున విజేతలుగానిలిచిన సర్పంచ్ లు జేత్యా తండా పాశం హైమానరసింహ రెడ్డి, దొండవారిగూడెం అలకాని రమణ, భల్లునాయక్ తండ ధనావత్ కమిలి బాలాజీ నాయక్, బోట్యనాయక్ తండ బానోతు సాగర్ నాయక్, జాలుబాయి తండా భూక్యా రమేష్ నాయక్, కొత్తగూడెం పిసికే ప్రసాద్, లక్ష్మీపురం ఆవుల మల్లారెడ్డి, సీతియా తండా ధనావత్ రవి నాయక్ , శ్రీనివాస్ నగర్ వాసంశెట్టి మంగమ్మ గోవిందు, సుబ్బారెడ్డి గూడెం కందుల సైదులు, తక్కెళ్ళపాడు తండా భూక్యా కిషన్ నాయక్, ఉట్లపల్లి కొనకంచి చంద్రశేఖర రావు, వాటర్ ట్యాంక్ తండా ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, గోగువారిగూడెం కొండ అరుణ సోమయ్య, గూడూరు బొగ్గరపు కృష్ణయ్య లు ఉన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువ నేత నల్లమోతు సిద్దార్థ, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మిర్యాలగూడ డిసెంబర్ 15 ప్రభాతవార్త



సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు బాధ్యతతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మండలంలోని గూడూరు సర్పంచ్ గా గెలుపొందిన బొగ్గారపు కృష్ణయ్య, సర్పంచ్, వార్డు మెంబర్లకు సోమవారం ఘన సన్మానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నిత్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే కృష్ణయ్యను ప్రజలు ఆదరించి గెలిపించినందుకు గ్రామ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ సిపిఎం మద్దతుతో అనేక గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారని, ఇదే సహకారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, సిపిఎం బిఆర్ఎస్ వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ప్రసన్న రాబర్ట్ లకు సన్మానం

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మాడుగులపల్లి, డిసెంబర్ 15ప్రభాత వార్త



రెండవ విడత స్థానిక ఎన్నికలలో మాడుగులపల్లి మండలం లోని కుక్కడం బిఆర్ఎస్ సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 232 ఓట్ల మెజారిటీ తో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు మోనిక, మాదవి లత, మహేందర్, భవాని, మస్తాన్ ఏడుకొండలు లను,విజయ డంకా మోగించిన సందర్భంగా,వారిని మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, యువనాయకులు నల్లమోతు సిద్దార్థ, శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం వారి వెంట బిఆర్ ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవింద్ రెడ్డి.నాయకులు డీలర్ సోములు, నకిరేకంటి శ్రీను, శర్మ తదితరులున్నారు.




## కాంగ్రెస్ తోనే అభివృద్ధి

మాడుగులపల్లి, డిసెంబర్ 15ప్రభాతవార్త



రెండవ విడత స్థానిక ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం లోని మాడుగులపల్లి మండలంలో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులైన గుర్రప్ప గూడెం కాంగ్రెస్ అభ్యర్థి పందిరి మారయ్య.సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి పై 74 ఓట్ల మెజారిటీ తో,విజయం సాధించగా, వారిని,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి శాలువతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్ర వెంకట్ రెడ్డి, ఏనుగుల జానకి రెడ్డి, పందిరి శ్రీను, నాంపల్లి అంజి, కట్టా శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## ఉపసర్పంచ్ ఎన్నిక



మద్దిరాల/ డిసెంబర్ 15: ప్రభాత వార్త

: మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జాల వీరన్న ను ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి,సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ నాయకులు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సమావేశంలో సర్పంచ్ పాల్వాయి కరుణాకర్ వార్డ్ మెంబర్లు మల్లయ్య, ఏకేశ్వర్, పాల్వాయి దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ముఖ్యనాథ స్వామి దర్శనం

ధర్మసాగర్ డిసెంబర్ 16 ( ప్రభాతవార్త):

ముప్పారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల బృందం శ్రీ ముఖ్యనాథ స్వామి దేవస్థానాన్ని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి గ్రామాభివృద్ధి ప్రజాసంక్షేమం శాంతి సౌభాగ్యాల కోసం దేవుని ఆశీస్సులు కోరారు. ఎన్నికల విజయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ దర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ ఉప సర్పంచ్ తాళ్ళపల్లి కుమారస్వామి వార్డ్ మెంబర్లు గద్దం గణేష్ వెళ్లండి శ్వేత ముంజ కృష్ణవేణి గోకల ప్రవీత నరేద్ద రాజేష్ వేములకొండ యాదగిరి మారబోయిన జయ ఏతిరాజుల శోభ రాణి చిట్యాల సునిత కందుకూరి విజయ్ చందర్ కర్నె రాధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం పునఃనిర్మాణ వ్యవస్థాపక ఛైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర కమిటీ సభ్యులు వారిని ఆలయ అతిథి మర్యాదలతో ఆహ్వానించి సత్కరించారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తాం అని గ్రామ సర్పంచ్ పాలక వర్గ సభ్యులు హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు గుంటిపల్లి వెంకట్ తన సాయశక్తుల మేరకు ఆలయ అభివృద్ధి కోసం పాటుపడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొన్నె రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు మూడెం రవి ఎర్ర చేరాలు ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి సంపత్ కుమార్ ప్రధాన సలహాదారులు సులుగూరి కృష్ణంరాజు మారబోయిన యాదగిరి కోరుకోపుల అనిల్ పేరం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోండి....

**వేలకోట్లతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు అభివృద్ధికి చిరునామా**

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్15, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్రం తో పాటు హుజూర్ నగర్ నియోజకవర్గంలో జరిగే 3వ విడత స్థానిక ఎన్నికల్లో గ్రామాలను అభివృద్ధి చేసే నాయకులను గెలిపించుకోవాలని భారీ నీటిపారుదల, పౌరసర ఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం తెల్లవారుజామున నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణంలో మార్నింగ్ వాక్ చేసి అనంతరం విలేకరులతో చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నియోజకవ ర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామీణ ప్రాంతాల రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలు, రైతాంగ సంక్షేమం కోసం నీటి ఎద్దడి ఉన్న రైతుల కోసం ప్రత్యేకంగా కొత్త లిఫ్టుల ఏర్పాటు, మూతపడిన లిఫ్టుల మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ కు భిన్నంగా పారదర్శకంగా ప్రజాస్వామ్యక పద్ధతిలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో గతంలో పాలకులుగా పనిచేసిన నేతలు ప్రతిపక్ష నాయకులను అడగడుకే ప్రయత్నం చేయడంతో పాటు, అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసి వారి గొంతు నొక్కే సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. నేడు సామాన్యులు సైతం స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే విధంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు రెండు విడతల పూర్తి చేశా మని తెలిపారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మడం లేదని స్థానిక ఎన్నికల ఫలితాలే నిరూపిస్తున్నాయని తెలి పారు. మూడవ విడత స్థానిక ఎన్నికల్లో మరింతగా సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలు కైవసం చేసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల పాలన లో నియోజకవర్గం లో అభి వృద్ధిని పరుగులు పెట్టిస్తు న్నామని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింతగా అభి వృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ నాయకు లు తన్నీరు మల్లికార్జున్ దొంగరి వెంకటేశ్వర్లు, గెల్లి రవి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గూడెపు శ్రీనివాస్, జక్కుల మల్లయ్య, మజీద్, బెల్లంకొండ శ్రీనివాస్, రామ్మూర్తి, కుక్కడపు మహేష్ గౌడ్, గంజి శివ కస్తాల దిల్ తదితరులు పాల్గొన్నారు




## తాటిపాముల సర్పంచ్ ను అభినందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వగ్రామమైన సూర్యాపే ట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల సర్పంచ్ గా గెలి చిన బోయపల్లి కిషన్, ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ సోమయ్యలు సోమవారం ఉదయం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపొందిన సర్పం చ్, ఉప సర్పంచ్ లను అభినం దించి శుభాకాంక్షలు తెలిపారు. 510 ఓట్లతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా కిషన్ గెలవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని తమ సహాయ సహకారాలు అందించ డం జరుగుతుందని తెలిపారు.

# ధనుర్మాస ఉత్సవములలో గ్రామప్రజలంతా పాల్గొనాలి

మేళ్ళచెరువుడిసెంబర్15 ప్రభాతవా ర్త

స్థానిక శ్రీగోదా భూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయములో సోమవారం జరిగిన ధనుర్మాస ఉత్సవ నిర్వహణ కమిటీల భక్తుల సమావేశములో ఆలయ అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు మాట్లాడుతూ 16వ తేదీ మంగళవారం నుంచి 30 రోజులపాటు ప్రతినిత్యం అంగరంగ వైభవంగాజరిగే ధనుర్మాసఉత్స వకార్యక్రమాలలో గ్రామప్రజలంతా పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి, అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు. ప్రతిరోజూ తెల్లవారుఝామున 4గంటల నుంచి 6గంటల వరకు సాయంత్రం 7గంటలనుంచి 9గంటలవరకు దైవనామస్మరనా భజనాకార్యక్రమాలు గోమాతకు ప్రత్యేకపూజలు, సహస్ర నామార్చనలు, వస్త్రాలంకరణసేవలు, సామూహిక కంకుమార్చనలు, అష్టోత్తర శతనామార్చనలు, సుప్రభాతసేవలు, అష్టదళపాదపద్మారాధనసేవలు, శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, తోమాల సేవలు, తిరుప్పావలసేవలు, పంచామృత అభిషేకములు, పుష్పాభిషేకములు, ఎదుర్కోళ్ళ ఉత్స వం, కళ్యాణమహోత్స వం, గుడిసేవలు, పల్లకీసేవలు, మహాఅన్నప్రసాదవితరణ, భోగిపండ్లు, పవళింపు సేవామహోత్స వం, హోమములు, యాగములు, గ్రామోత్స వములు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక అర్చనలు, ఆరాధనలు శాస్త్రోక్తముగా నిర్వహిస్తామని తెలిపారు. ఉలిగడ్డ స్వయంభూలక్ష్మీనర్సి ంహస్వామి, నెమిలి స్వయంభూ వేణుగోపాలస్వామి, మిట్టగుట్ట స్వయంభు శ్రీవేంకటేశ్వరస్వామి వార్లను దర్శించుకునేందుకు బస్సు యాత్రా కార్యాక్రమము నిర్వహిస్తున్నామని వంగీపురం విజయలక్ష్మి ఉచిత అన్నప్రసాదకార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నారని ఆలయములో ముంగిపు ఉత్సవాల సందర్భముగా వేలాధిమంది భక్తులకు ఉచిత మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని సిద్ధం వెంకటరత్నం లక్ష్మీదేవి, రఘురాం శ్రావణి నిర్వహిస్తున్నారని అన్నారు. భక్తులంతా ఈ పవిత్ర కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నరగిరినాథుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ తోపాటు కమీటి సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## శాంతి భద్రతల పై పటిష్టమైన చర్యలు

నేరేడుచర్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ రవీందర్ సోమవారం తెలిపారు. ఈనెల 17న మండలంలో జరగనున్నమూడవ విడత గ్రామ పం చాయతీ ఎన్నికలలో భాగంగా మండలం లో 16 సర్పంచ్ గ్రామ పంచాయ తీలు 151 వార్డులకు ఎన్నికలు జరగనున్నందున ప్రజలందరూ చట్టం మీద అవగా హన ఉండి శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలలో పాల్గొనాలని కోరారు, 144 వ సెక్షన్ అమ లులో ఉన్నందున నలుగురికి మించి గుంపులుగా ఉండరాదని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, సత్ప్ర వర్తన కొరకు బైండోవర్ చేసిన వారిని బైండ్ ఓవర్ చేయడం జరుగు తుందన్నారు

## వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



నేరేడుచర్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త

వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల కేంద్రం ఇన్ చార్జి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కోరారు, ఆయనసోమవారంజాతీయవినియోగదారులహక్కుల దినోత్స వం సందర్భంగా స్థానికఎంపీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూవినియోగదారులరక్షణచట్టం 1986 ప్రకారం వినియోగదారుల హక్కులు,భద్రత,సమాచార, నష్టపరిహారం పొందే పలురకాల హక్కుల గురించి తెలియజేశారు పలురకాల సేవలు,ఆహారం, తూనికలు కొలతలు,వస్తువులకొనుగోలులాంటి ఎన్నింటికో తగిన రక్షణఏర్పాట్లు వినియోగదారులరక్షణ చట్టం 1986 కల్పించిందని ఇట్టిచట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి నష్టానికి గురికాకుండా చట్టాన్ని వినియోగించుకోవాలని కోరారు అనంతరంవిద్యార్థినీవినియోగదారుల క్లబ్ పుస్తకాలను పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బట్టు మధు ఉపాధ్యాయులు ఎం మాధవి,కొనతం వెంకటరెడ్డి, బి బికోజి కట్టా శ్రీనివాస్ రెడ్డి సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# చెరువు పునరుద్ధరణ పనులు నాణ్యతగా వేగవంతంగా చేయాలి

నేరేడుచర్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త



అమృత్ 2.0 పథకంలో మంజూరైన 3.14 కోట్ల రూపాయలతో చేపట్టినేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్ల చెరువు కట్ట పునరుద్ధరణ, సుందరీకరణ పనులను నాణ్యతగా వేగవంతంగా చేయాలని బిజెపి నేతలు కోరారు, సోమవారం పాత నేరేడుచర్ల చెరువు వద్ద జరుగుతున్న పునరుద్ధరణ పనులను సందర్శించిన సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రారంభించిందని ఈ పథకం ద్వారా పట్టణాల్లో తాగునీరు, మురుగు నీటి నిర్వహణ, చెరువులు–వాగుల పునరుజ్జీవనం, వర్షపు నీటి సేకరణ వంటి కీలక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించారని తెలిపారు ఈ అమృత్ 2.0 పథకం ద్వారా నేరేడుచర్ల మున్సిపాలిటీకి గతంలో 11 కోట్ల రూపాయలను మంచినీటి ట్యాంకుల కోసం కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న చెరువు పునరుద్ధరణ పనులలో నక్కలగండి నుంచి చెరువు అలుగు వద్ద వరకు ఉన్న రోడ్డు మార్గాన్ని అలుగు మీద బ్రిడ్జి నిర్మించి జానలదిన్నె రోడ్డు వరకు పొడిగించాలని, చెరువుకు గల ప్రస్తుత రెండు తూములు నిర్మించి చాలా దశాబ్దాలు అయినందువల్ల మున్ముందు కుంగిపోయి పొలాలకు నీరు ఆగిపోవచ్చుని, అందువలన ఈ అభివృద్ధి పనులలో భాగంగా ఆ రెండు తూములను కూడా కొత్తగా నిర్మించాలని, చెరువు కట్టపై గల కట్ట మైసమ్మ తల్లి ఉన్న స్థలం వద్ద మరికొంత విశాలమైన స్థలం కేటాయించి పాత నేరేడుచర్ల, కమలానగర్ మరియు శివాజీ నగర్ గ్రామాల ప్రజా జనాభా కు అనుగుణంగా విశాలంగా నిర్మించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు , జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గంధం శావయ్య, నాయకులు ఉరిమిళ్ళ రామ్మూర్తి, ఎడవల్లి సైదిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీస్వయం భూశివలింగమునకు రుద్రాభిషేక ములు

మేళ్ళచెరువుడిసెంబర్ 15 ప్రభాతవా ర్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సర్వఏకాదశి సంధర్భముగా శ్రీస్వయంభూ శివలింగమునకు మహాన్యాసపూర్వకరుద్రాభిషేకములు, అన్నాభిషేకములు, బిల్వార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ శాగం రెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూనేడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



మోటకొండూర్, ప్రభాతవార్త: ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం ఐంది అని డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని బిఆర్ఎస్ అభ్యర్థులు చందేపల్లి కాడిగల్ల నరసింహులు, వర్టూర్ సుదగాని వరలక్ష్మి రాందాస్ గౌడ్, అమ్మనబోల్ మామిడాల నరసమ్మ మల్లయ్య అబిద్ నగర్ నాయిని అమరావతి రామచంద్ర రెడ్డి వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 6 గ్యారంటీల కార్డు పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. మహిళలకు బస్ ఫ్రీ అని పురుషులకు బస్ ఛార్జీలు డబుల్ పెంచరాని అన్నారు, బస్సు ఫ్రీ వల్ల హైదరాబాద్ నుండి లక్ష రూపాయల జీతం వచ్చే ఉద్యోగం చేసే మహిళల లెక్కే లాభం చేకూరింది అని, వృద్ధులకు, గీత కార్మికులకు, వితంతువులకు పెన్షన్ పెంచలేదని, మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదని రెండు సంవత్సరాల పేరు మీద ప్రతి మహిళలకి 62500 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్నదని అన్నారు, ఒక సంవత్సరం రైతుబంధు ఇవ్వలేదని, పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు తులం బంగారం ఇవ్వట్లేదని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని మోసం చేశారని, కేసీఆర్ కిట్ ఇవ్వట్లేదు అని, అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రతి గ్రామానికి నిధులు వస్తాయని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలు నమ్మొద్దని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలిపించండి కోరారు.తెలంగాణ రాజ్య అధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వర్టూర్ గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాని, పార్టీలకతీతంగా అభివృద్ధి చేసే అభ్యర్థినే గెలిపించాలని, సుదగాని వరలక్ష్మి రాందాస్ గౌడ్ కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యాదయ్య ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల రవీందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, మండల నాయకులు అరవింద్ రెడ్డి, కృష్ణ, లక్ష్మీ నరసయ్య, వెంకటాచారి, సునీల్ రెడ్డి, అమరేందర్, శ్రీనివాస్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, కాదూరి శ్రీను, బీన కృష్ణంరాజు గౌడ్, లవన్ రెడ్డి, శ్రీను, భైరపాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.




## స్వామి వారికి లక్ష పుష్పార్చన.





**యాదగిరిగుట్ట, డిసెంబర్ 15,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధాన ఆలయంలో ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చకులు,ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు..

## పుట్టగూడెం ఉపసర్పంచిగా బద్రి దేవుల నాయక్

**రాజాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామ ఉపసర్పంచిగా ఐదవ వార్డుకు చెందిన మాలోత్ బద్రి దేవ్ ల నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ ఆవుల కిషన్ ఎన్నికల అధికారిగా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవహరించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 8 వార్డులకు గాను ఎనిమిదవ వార్డు ఖాళీ ఉండగా, ఏడవ వార్డు సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. దీంతో మిగిలిన ఆరుగురు వార్డు సభ్యులు, ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికైన రాంజీ నాయక్ లు ఉపసర్పంచ్ ఎన్నికకు హాజరయ్యారు. ఐదవ వార్డుకు చెందిన బద్రి మిగిలిన ఐదుగురు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బద్రిని ఉపసర్పంచిగా ప్రకటించిన ఎన్నికల అధికారి ఆవుల కిషన్ నియామక పత్రాన్ని అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకురాలుగా తెలుపుచూ మాజీ సర్పంచి మాలోత్ రాణి లక్ష్మణ్ దంపతులు, దేవీ రాములు సత్కరించి అభినందించారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో ఇప్పటికే 22



గ్రామపంచాయతీల ఉపసర్పంచ్ ల ఎన్నిక జరగగా, వాయిదా పడిన పుట్టగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచి ఎన్నిక పూర్తి కావడంతో మండలంలో అన్ని గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ ల ఎన్నికలు పూర్తయినట్లు అధికారులు చెప్పారు.

## పద్మశాలి సంఘం తరపున సన్మానం



**రాజాపేట డిసెంబర్ 15 ప్రభాతవా** రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన ఇంజ లక్ష్మి (నరేష్ ), ఉపసర్పంచ్ కళ్లెం పాండు, 3వ వార్డ్ సభ్యులు పెంట ఆంజనేయులు లను పద్మశాలి సంఘం తరుపున సోమవారం పెంట సిద్దులు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో బల్ల బాలయ్య, రచ్చ నారాయణ, కుందేన రాజయ్య, గాంధాల సిద్దులు,, పెంట సిద్దులు, పెంట సత్యనారాయణ, పెంట భాస్కర్, పెంట ధశరథ, బిళ్ళ భగవంతు,, పెంట దామోదర్,, గ్రామశాఖ అధ్యక్షులు కాకల్ల. శ్రీకాంత్, కాకళ్ల బాలయ్య, సుంకే బిక్షపతి,,కళ్లెం యాదగిరి గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేత

**ఆలేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**



మేరా యువభారత్ యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో, ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు సోమవారం ముగింపు వేడుకలతో ఘనంగా ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు కప్పులు, మెడల్స్ ,సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య మాట్లాడుతూ, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కూడా పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందా సోమరాజు, రాహుల్ తేజ, చంద్రకుమార్, యాట. సందీప్, కర్ణాకర్, వాసు, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో విఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ఆలేరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఆలేరు పట్టణంలో మేర యువ భారత్ సౌజన్యంతో, ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విఆర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో విఆర్ కళాశాలకు చెందిన బైరి చందేశ్వర్ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంతో పాటు 100 మీటర్ల పరుగు పందెంలో కూడా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కొమరాజుల దీక్షిత పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించగా, ఉదరి సాయికుమార్ పరుగుపందెంలో ద్వితీయ స్థానం పొందారు. కనకాల రేఖ శ్రీ బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించగా, పుంద్రెడ్డి లహరి పరుగుపందెంలో తృతీయ స్థానం దక్కించుకున్నారు.బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప అభినందించారు. క్రీడల్లో విద్యార్థులు రాణించడం గర్వకారణమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉప్పరి రాజు, అధ్యాపకులు పరశురాములు, మధుసూదన్, వీరాచారి, కమలాకర్, కృష్ణ, రమేష్, సుభాష్, సునంద, లావణ్య, మానస, ఇందిరా, జాస్మిన్ సింధు, నర్మద పాల్గొన్నారు.

## స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే వారినే సర్పంచ్ గా గెలిపించండి



**మోటకొండూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే నాయకులని సర్పంచులుగా గెలిపించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు సోమవారం దుర్శగాని పల్లి ,వర్టూరు ,గద్దగోల్లోని బావి,మోటకొండూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచార సభలలో పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో ఉండి ప్రజలకు సమర్ధ వంతంగా సేవలు అందించే నాయకులను సర్పంచ్ గా గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయారని ఈ ఎన్నికలలో సర్పంచ్ గా గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు. మోటకొండూరు భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, వర్టూర్ సరిత మచ్చేందర్,చందెపల్లి బోట్ల నాగేష్, చాడ ఆకుల శ్రీనివా సులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకులు కంకాల వెలందర్ ,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు, బిజెపి రాష్ట్ర నాయకులు తిరుమల్ రెడ్డి ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యు లు జయరాములు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజ లో పాల్గొన్న సర్పంచ్ దంపతులు



**రాజాపేట, డిసెంబర్ 15, ప్రభాతవా** రాజాపేట మండలం చల్లూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన భీమగాని రూప బాల నరసయ్య దంపతులను సోమవారం గ్రామంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుస్వామి పెండెం శ్రీనివాసులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా గ్రామంలోని పరిసర ప్రాంతంలోని అయ్యప్ప మాలధారణ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచి రూప బాల నరసయ్యలను ఉపసర్పంచి బొంత సుధాకర్ లను సన్మానించారు.

## గుండెపురి గ్రామ ఉపసర్పంచి ఏకగ్రీవంగా ఎన్నిక

**తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త**

కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం నాడు గ్రామపంచాయితి కార్యాలయం గుండెపురి నందు సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉప సర్పంచ్ ఎన్నికని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము సోమయ్య మరియు 6గురు వార్డు సభ్యులు మొత్తం 7గురు హాజరై 4వ వార్డు సభ్యులైనపవన్ కుమార్ పాలకుర్తి నుఉపసర్పంచ్ గా ఏకాభిప్రాయంతో సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి లాజర్ , ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్ . వెంకటేశ్వర్లు , మాస్టర్ ట్రైనర్ కె. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ను కలిసి బిజెపి ఉపసర్పంచ్ వట్టే స్వరూప.

**తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక సంస్థ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా మామిడాల గ్రామం ఉప సర్పంచ్ గా బిజెపి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన వట్టె స్వరూప నాగరాజు లు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా ఆర్థిక అభివృద్ధిలో గణనీయమైన వృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోడీ అఖండ భారత దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బిజెపి ని మరింత పటిష్టం చేయాలని సూచించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు బిజెపిలో ఉన్నత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీజేవైఎం జిల్లా నాయకులు సలికంటి నాగరాజు, వట్టె రాజు, పింగిలి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన తాటిపాముల గ్రామ సర్పంచ్ గ్రామస్తులు.

**తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త**



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వగ్రామమైన తిరుమల గిరి మండలం, తాటి పాముల లో 510 ఓట్ల మెజార్టీ తో కాంగ్రెస్ సర్పంచ్ గా గెలిచిన బోయపల్లి కిషన్ మరియు ఉప సర్పంచ్ బోనాసి యల్లమ్మ సోమయ్య హుజూర్నగర్ లో సోమవారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారి వెంట తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ ఎర్ర యాదగిరి ఉన్నారు

## సర్పంచ్ కిషన్ ను సన్మానించిన చత్రపతి శివాజీ యూత్ సభ్యులు

**తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన యూత్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన బోయపల్లి కిషన్, యువతకు సేవలందిస్తున్న దోర్నాల కృష్ణ లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రేగుల అనిల్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి ఆరోగ్య ఉప కేంద్రం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి ప్రతి వాడలో సిసి రోడ్లు నిర్మించాలి గ్రామ ప్రధాన రహదారులను పునర్నిర్మించాలి డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలి ఆయన కోరారు యువత పెడదారిన పడకుండా సరైన మార్గంలో నడిపించాలి మహిళ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి రైతులకు అండగా నిలవాలి ప్రజల సంక్షేమ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి ప్రజలందరినీ కలుపుకొని పాలన సాగించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షుడు బిసు శ్రీకాంత్, యూత్ ఉపాధ్యక్షుడు కారుపోతుల మధు, కార్యదర్శి ఆర్ ఎన్ గౌడ్, అంకర్ల రాజు, ఇట్టబోయిన గణేష్, సీనియర్ సభ్యులు చెరుకు యాకస్వామి, దూదిమెట్ల ప్రవీణ్ పాక ముత్తయ్య, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో చేరండి ధీమాగా ఉండండి నిదీ శ్రీనివాస్ రెడి

**తుంగతుర్తి. డిసెంబర్ 15.**



పొట్టి శ్రీరాముల ఆశయ సాధన కోసం కృషి చేయాలి. తుంగతుర్తి . డిసెంబర్ 15. ప్రభాతవాఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి రాష్ట్ర సాధనకు కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములేనని ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఆర్యవైశ్యులు ఐకమత్యంతో సమాజ సేవలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య ,బండారు దయాకర్, ఒరుగంటి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్ ,కోశాధికారి మా శెట్టి వెంకన్న, బండారు వినయ్, బండారు నాగన్న, కృష్ణమూర్తి, తల్లాడ బిక్షం, తల్లాడ శ్రీను, బుద్ధ వీరన్న, పాల్గొన్నారు.

## కొత్తగూడెం శివాలయంలో చోరీ



**తుంగతుర్తి . డిసెంబర్ 15.ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారులోని శివాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సోమవారం ఆలయ నిర్వాహకులు తెలిపిన వేరాల ప్రకారం గ్రామ శివారులోని శివాలయంలో కి ఉదయం పూజారి, గ్రామస్తులు ఆలయం వద్దకు చేరుకొని పూజలు చేయడానికి వెళ్ళగా ఆలయం తాళం పగలగొట్టి ఉండడంతో స్థానిక ఎస్ఐ క్రాంతికుమార్ కు విషయాన్ని తెలపగా ఆలయాన్ని పరిశీలించారు. ఆలయంలో స్వామివారికి సంబంధించిన సుమారుగా 10 తులాల వెండి వస్తువులతోపాటు రూ.5 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు.

## యోగానంద స్వామికి క్యూ లైన్ స్టాండ్ బహుకరణ

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 15 (ప్రభాత వార్త)**



అర్వపల్లి గ్రామంలోని యోగానంద స్వామి ఆలయంలో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు క్యూ లైన్ స్టాండ్‌ను ఏర్పాటు చేసి బహూకరించారు. ఈ క్యూ లైన్ స్టాండ్‌ను కొణతం శ్రీనివాస రెడ్డి మనవళ్ల పేర్లపై దాతలుగా అంకితం చేశారు.ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలో దాతల సహకారం అభినందనీయమని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాముల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 15. ప్రభాతవార్త**

రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి రాష్ట్ర సాధనకు కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములేనని ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఆర్యవైశ్యులు ఐకమత్యంతో సమాజ సేవలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య ,బండారు దయాకర్, ఒరుగంటి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్ ,కోశాధికారి మా శెట్టి వెంకన్న, బండారు వినయ్, బండారు నాగన్న, కృష్ణమూర్తి, తల్లాడ బిక్షం, తల్లాడ శ్రీను, బుద్ధ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కు నివాళులు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 15(ప్రభాత వార్త)**

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అర్వపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు మొరిశెట్టి నాగేందర్‌తో పాటు దారం శ్రీను, చీదిర సురేష్, ఈగ వెంకటేశ్వర్లు, పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన ఆత్మత్యాగమే ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కారణమైందని అన్నారు. ఆయన చూపిన త్యాగ మార్గం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.



## మండల నూతన సర్పంచులు వీరే.

త్రిపురారం,డిసెంబర్ 15. ప్రభాతవార్త:.







గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 14న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 24 గ్రామపంచాయతీలతో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన సర్పంచులుగా ఎన్నికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురారం :బైరం లక్షి ్మ కృష్ణ (బారాస), కంప సాగర్ :కొండా రమాదేవి (కాంగ్రెస్), దుగ్గేపల్లి :మేకల వెంకట్ ( స్వతంత్ర), జి. అన్నారం :చిత్రం శివమ్మ( కాంగ్రెస్ రెబల్ ), బృందావనపురం :మందడి రమణారెడ్డి( కాంగ్రెస్), కామారెడ్డి గూడెం :పాప కంటి సుష్మ ( బారాస ), కొలతాలపల్లి :ధూపాటి సైదమ్మ (భారాస), కంపాలపల్లి: పనస స్వప్న (కాంగ్రెస్), పెద్దదేవులపల్లి: గుండెబోయిన వెంకటేశ్వర్లు( బారాస), బాబాసాయిపేట: కలగాని అరుణ ( కాంగ్రెస్ ), సత్యనారాయణపురం:వేగుళ్ళ శ్రీలత (కాంగ్రెస్ ) నీలాయిగూడెం: వ ట్టి కోట మధు (కాంగ్రెస్ రెబల్), అంజన పల్లి: కందుల వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), రాగడప: షేక్ సఫియా బేగం (బారాస), కాపు వారి గూడెం: పాను గోతు కృష్ణా నాయక్ (బారాస), లచ్య తండా: పానుగోతులక్షి ్మ ( కాంగ్రెస్),



పలుగు తండా: మూడా వత్ సునీత (కాంగ్రెస్), కుంకుడు చెట్టు: తండా పానుగో తు కిషన్ నాయక్ (కాంగ్రెస్), బడాయి గడ్డ :దానవత్ సైదా నాయక్ (కాంగ్రెస్), డొంక తండ: ధనావత్ బిచ్చు (బారాస), రూప్లా తండా: ధనావత్ రఘు( కాంగ్రెస్), అప్పలమ్మ గూడెం: దానవత్ శ్రీదేవి (కాంగ్రెస్), లోక్యా తండా: నేనావత్ జ్యోతి ( బారాస ), బొర్రాయిపాలెం: రాయిన బోయిన పుల్లయ్య (బారాస ), రాజేంద్రనగర్: ధనావత్ రమేష్ (బారాస ), అల్వాలపాడు: రమావత్ బుజ్జి (కాంగ్రెస్), సత్యం పాడు తండా: భూక్య పావని ( కాంగ్రెస్), చెన్నాయి పాలెం: బొలిశెట్టి రమేష్ (కాంగ్రెస్), మర్రిగూడెం: బిట్టు సింధు (కాంగ్రెస్), బెజ్జికల్: ఉబ్బపల్లి సతీష్ (కాంగ్రెస్ రెబల్ ), మాటూరు: దానావత్ వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), వస్రా ం తండా: ధనావత్ లలిత (కాంగ్రెస్), లు సర్పంచులుగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఈనెల 20న ఆయా గ్రామ పంచాయతీల లో నూతన పాలకమండలి పదవి స్వీకార ప్రమాణం చేయనున్నట్లు తెలిపారు.




## అనుముల మండలంలో ఉప సర్పంచ్ ల నియామకం

హాలియా, ప్రభాతవార్త,డిసెంబర్ 15:

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా అనుముల మండలం ఉపసర్పంచులను సోమవారం అధికారులు నియమించారు. ఈ సందర్భంగా అనుముల మండలంలో 24 గ్రామపంచాయతీలకు గాను 23 గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నియామకం చేపట్టగా పేరూరు గ్రామంలో గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించారు. అనుముల మండలం ఉప సర్పంచ్ లు అన్నారం మండలి లింగమ్మ, చర్మారెడ్డి గూడెం గురజాల మారయ్య, చింతగూడెం నామ సైదులు, హజార్ గూడెం బుర్రి వెంకటేష్, ఇబ్రహీంపేట ఎండి సర్వర్, కాశి వారి గూడెం షేక్ చిన్న ఇమ్రాన్, కొత్తపల్లి గార్లపాటి గోవర్ధన్, కొట్టాల సింగిడి రేణుక, కుపాసపల్లి చింతల లక్ష ్మమ్మ, మాదారి గూడెం షేక్ రెహనా, మారేపల్లి గండికోట సతీష్ కుమార్, ముక్కమాల కిలారి శ్రీనయ్య, పాలెం కాట్నం గీత, నాయుడుపాలెం దుండిగల జయమ్మ, పంగాకుంటా వంగాల భాస్కర్ రెడ్డి, పంగవానికుంట తండా మెగావత్ వినోజ, పులిమామిడి నకిరేకంటి రాధ, రామడుగు గడ్డల నాగమ్మ, శ్రీనాధపురం చింతకాయల సంతోష్, తిమ్మాపురం పసిక రవి, వీర్లగడ్డతండా చిత్రం ప్రసాద్ లను నియమించగా యాచారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నియామకాన్ని వాయిదా వేశారు.

## కౌంటింగ్ పై అనుమానంతో...ఆందోళనకు దిగిన బి ఆర్ఎస్ కార్యకర్తలు

నిడమనూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి అనుమానాలు తలెత్తడంతో భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ఆందోళనకు దిగిన సంఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం సోమోరి గూడెంలో చోటు చేసుకుంది. ఆదివారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. కౌంటింగ్ పూర్తి కాగానే కాంగ్రెస్ మద్దతు తో పోటీ చేసిన చరక సంధ్య 22 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు సాయంత్రం 6 గంటల సమయంలో ప్రకటించారు. ఈ నేపధ్యంలో కౌంటింగ్ లో అవకతవకలు చోటుచేసుకున్నాయని అనుమానంతో భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు పోలింగ్ కేంద్రం సమీపంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధికారులు, స్థానికులు ఎంత చెప్పినప్పటికీ వినకుండా ఆందోళన చేస్తుండడంతో జిల్లా బెటాలియన్, పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. ఒక దశలో పోలీసులపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. పరిస్థితి అదుపు దాటడంతో పోలీసులు ఆందోళనకారులపై లాఠీచార్జి చేశారు. పోలీసుల లాఠీచార్జి ఒకవైపు గ్రామస్తులు మరోవైపు పోలీసులపై దాడికి పాల్పడడంతో ఆందోళనకారులకు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. రాళ్లు రువ్విన నేపథ్యంలో ఒక కానిస్టేబుల్ చేతికి తీవ్ర గాయం అయింది. పరిస్థితి అదుపు తప్పుతుండడంతో పోలీసులు ఆందోళనకారులను వాహనాల్లోకి ఎక్కించారు. కొంతసేపటికి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కానీ గృహాల్లోకి వచ్చి



పోలీసులు ఇంట్లో ఉన్న వారిని కొట్టి లాకెళ్ళారని పలువురు మహిళలు ఆరోపించారు. గృహాల్లోకి వచ్చి లాక్కెళ్లటం ఏమిటని పలువురు మహిళలు ప్రశ్నించారు. సమాచారం తెలుసుకున్న ఎస్పీ శరత్చంద్ర పవర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. దగ్గరుండి బ్యాలెట్ బాక్సులను ఎన్నికల సామాగ్రి ఆందోళన చేసిన వారిని అక్కడి నుండి తరలించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. శాంతి భద్రతల అదుపుకు చర్యలు తీసుకుంటున్నారు. జరిగిన సంఘటన మండలంలో చర్చనీయాంశమైంది. 40 మంది ఆందోళనకారులపై కేసు నమోదు చేసినట్లు హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి విలేకరులకు తెలిపారు. 12 మంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నామని మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఏకపక్ష నిర్ణయం తీసుకున్న రిటర్నింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలి



మోతె.. డిసెంబర్ 15 ప్రభాత వార్త.

.మోతె మండల పరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో జరిగిన లెక్కింపు విషయంలో ఏకపక్ష నిర్ణయం తీసుకున్న రిటర్నింగ్ అధికారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మండల ఎన్నిక అధికారి ఆంజనేయులు కు సోమవారం సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ కమలమ్మ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు, తన ప్రత్యర్థి బేబీ కి సమాన ఓట్లు పోల్ కాగా, దీనిపై రిటర్నింగ్ అధికారిని రీకౌంటింగ్ కోరగా రీ కౌంటింగ్ జరపక పోగా ఏకపక్ష నిర్ణయంతో డ్రా తీసి బేబీ పేరు ప్రకటించాడని అట్టి అధికారిపై చర్యలు తీసుకొని, రీకౌంటింగ్ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు.

## మోతె మండలంలో ఉప సర్పంచ్ లు వీరే

మోతెడిసెంబర్ 15, ప్రభాతవార్త :













..మోతె మండలంలో ఉపసర్పంచ్ ల వివరాలను ఎన్నికల అధికారులు సోమవారము ప్రకటించారు. 29 గ్రామ పంచాయతీ లలో ఉప సర్పంచ్ ల వివరాలు ఇలా ఉన్నాయి. 1.అర్వపల్లి గణేష్ (అన్నారి గూడెం)2. బండారు ప్రభాకర్ రెడ్డి (అప్పన్నగూడెం) 3. భూక్యా మోతిలాల్(బల్లు తండా)4. బోడ గణేష్ (బిక్య తండా)5. ఉసిరికపల్లి శైలేందర్ రావు (బోడబండ్ల గూడెం)6. కాసాని మధు (బురకచర్ల)7. ధరావత్ నాగ నాయక్ (గోల్ తండా)8. మాలోత్ ఈశ్వరి (గోప తండా) 9. కందిమల్ల సురేందర్ రెడ్డి (హుస్సేన బాధ) 10. దుశర్ల ఉపేందర్ (కరక్కాయల గూడెం) 11. దోతుల శాంతమ్మ (కొత్తగూడెం) 12. బుక్య సంధ్య (కూడలి) 13. బానోతు సాలమ్మ (లాల్ తండా) 14. కంచర్లకుంట వెంకటరెడ్డి (మామిళ్లగూడెం) 15. బొక్క ఉపేందర్ రెడ్డి (మోతె)16. మండవ శ్రీను (నామవరం) 17. బొల్లం ఎలమంచయ్య (నరసింహపురం) 18. కొచ్చర్ల సుజాత ( నేరేడువాయి) 19. మండవ గోపయ్య ( రాఘవపురం) 20. తాటికొండ సుజిత్ రెడ్డి (రాఘవపురం ఎక్స్ రోడ్)21. ఆంగోత్ శైలజ( రాంపురం) 22. భూక్యా శిరీష (రావికుంట తండా) 23. షేక్ హైమత్ బాబా (రావి పహాడ్)24. పల్స్ మాల్సూర్ (సర్వారం)25. రావుల రాజీవ్ (సిరికొండ) 26. ఉబ్బ బెల్లి ఈదయ్య (తుమ్మ గూడెం) 27. గడ్డి కొప్పుల లింగారెడ్డి (తుమ్మలపల్లి) 28. లంజపల్లి శరత్ కుమార్ (ఉర్లుగొండ) 29. బొర్రోజు గణేష్ (విబలాపురం)

## నూతన సర్పంచ్‌ల పరస్పర ఆత్మీయ సమ్మేళనం



జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాత వార్త):

నాగారం మండలం డి. కొత్తపల్లి సర్పంచ్ డి. మోనిక గోవర్ధన్ కు జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంఅర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ కలిసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, సంతోష్, కొప్పోజు వెంకన్న, రాగి అనిల్ తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌లను అభినందించారు.

# ముగిసిన 3 విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 15 , ప్రభాతవార్త:

మండలంలో జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం తో ముగిసింది. ఈ నెల 17 న పోలింగ్ జరగనుండగా మండలంలో 11 గ్రామ పంచాయితీలలో అంజలిపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి తో పాటు 8 వార్డు మెంబర్లు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 10 గ్రామ పంచాయితీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 28 మంది పోటీలో ఉన్నారు.102 వార్డులకు 217 మంది వివిద పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నారు .10 గ్రామ పంచాయితీలలో 10,013 పురుష ఓటర్లు, 10,484 మహిళా ఓటర్లు



ఓటింగ్ లో పాల్గొననున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవటానికి 102 పోలింగ్ కేంద్రాలలో అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి తెలిపారు. 80 ప్రభుత్వ ఉద్యోగులు,7 సర్వీసు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా.. 80 మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నట్లు ఎంపీడీవో చెప్పారు.మండలంలో అత్యధికంగా వేపల సింగారంలో 4396 ఓటర్ లు ఉండగా , అత్యల్పంగా సీతారాంపురంలో 430 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల్లో పోలింగ్‌కు అవసరమైన సామగ్రి పంపిణీ కోసం హుజూర్ నగర్ పట్టణంలోని వి వి విద్యామందిర్ పాఠశాలలో డిస్ట్రిభూషన్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు . మంగళవారం ఎన్నిక సామాగ్రి ని ఎన్నికల అదికారులకు అందించి ఆయా గ్రామాలకు తరలించనున్నట్లు తెలిపారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలి

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

హుజూర్ నగర్ క్రైమ్ , డిసెంబర్ 15 , ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్ని కలను నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రజలు , నాయకులు, పోటీ చేసే అభ్యర్థులంతా సహకరించాలని హుజూర్ నగర్ సిఐ జి .చరమందరాజు, ఎస్ఐ మోహన్ బాబు లు అన్నారు. పోలీసు భరోసా కార్యక్రమం లో భాగంగా సోమవారం మండలంలోని బూరుగడ్డ, లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి పోలీసు విభాగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని



వివరించారు . ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని ,శాంతి భద్రతలకు విఘాతము కల్పిస్తూ ఎన్నికలు సజావుగా జరగకుండా అడ్డుకొనే వారి పై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ని నామినేషన్ నుంచి ఫలితాల వరకు ర్యాలీలకు అనుమతులు లేవని చెప్పారు. క్షణికావేశంతో గొడవలకు పోయి కేసులు పలు కావొద్దని సూచించారు . బెల్లుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. పోటీలో ఉన్న అభ్యర్థులు కానీ వారి తరుపున ఇతరులతో డబ్బు, బహుమతులు , మద్యం పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దని అలాంటి వి ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని వారిపై కఠిన చర్యలు ఉంటాయని గ్రామస్తులకు వివరించారు . సోదర భావంతో ఎన్నికలకు వెళ్లాలని,సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రచారం ,చర్యలు చేసినా , వ్యక్తులను టార్గెట్ చేస్తూ పెట్టె పోస్టులపై పోలీస్ మానిటరింగ్ ఉందని చెప్పారు. సోషల్ మీడియా లో ఒకరిపై ఒకరు అనవసరపు ప్రచారం చేయవద్దన్నారు.గెలిచిన తరువాత చేసే అభివృద్ధి, సంక్షేమం పై హామీలిస్తూ ఓటరు ఆలోచనను మీవైపుకు తిప్పుకోవాలే తప్ప ప్రలోభాలకు గురిచేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమములో పోలీసు సిబ్బంది , ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ఏజెంట్లుగా పోలీసులు :మాజీ మంత్రి గుంటకండ్ల

గరిడేపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

:హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కొందరు ఎస్సైలు చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గరిడేపల్లి మండలం పొనుగోడు, గడ్డిపల్లి, కుతుబ్షాపురం గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. చింతలపాలెం, గరిడేపల్లి పరిధిలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఉదయం నుంచి సాయంత్రం వరకు బైండోవర్ కేసులు పెడుతున్నారని తెలిపారు. తమ నాయకులపై అక్రమ కేసులు పెడితే సహించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన,



అరవై ఏళ్ల పాలనలో అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు రెండేళ్ల పాలనలోనూ ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనీ చేయలేదని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రజలకు కళ్లముందే కనిపిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే కాంగ్రెస్ సరిగా అమలు చేయలేకపోతుందని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లకు పిలిపించి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. పలుచోట్ల పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని, అమాయకులను వేధిస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రజావ్యతిరేక ప్రభుత్వాలు ఎక్కువకాలం నిలవవని అన్నారు. కేసీఆర్‌ను వదులుకున్నామన్న పశ్చాత్తాపం ప్రజల్లో మొదలైందని, మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ప్రజలే చెబుతున్నారని జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాశెట్టి శ్రీహరి, నల్లపాటి భాస్కర్, మేళ్లచెర్వు వెంకటరమణ, పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో నేడు గిరిప్రదక్షిణ

యాదగిరిగుట్ట , డిసెంబర్ 15, ప్రభాతవార్త :

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా కొలువైన యాదగిరి కొండ చుట్టూ శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా మంగళవారం విశేషంగా భక్తులు గిరి ప్రదక్షిణ చేయనున్నారు. వైకుంఠ ద్వారం వద్ద ఉద యం 6 గంటల ప్రాంతంలో మొదటగా శ్రీ స్వామివారికి, అమ్మవారికి పూజ లు చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. కొండ చుట్టూ దాదాపు రెండున్నర కిలోమీటర్ల పొడవున ఈ గిరిప్రదక్షిణ కొనసాగనుంది. దారి పొడవునా శ్రీ స్వామివారి నామస్మరణతో... మేళతాళాలతో, భజనలతో గిరి ప్రదక్షిణ కొనసాగిస్తారు. ఒక ఆధ్యాత్మిక ప్రవాహంలా కొనసాగే ఈ గిరిప్రదక్షిణలో వేలాదిమంది భక్తులు పాల్గొంటారు. స్వామివారి పాదాలకు నమస్కరించి భక్తులు మొక్కులు మొక్కుకుంటారు. పవిత్రమైన గిరిప్రదక్షిణలో పాల్గొంటే పాపాలు తొలగుతాయని, కోరిన కోరికలు తీరుతాయని భక్తులు భావిస్తారు.

# భద్రాచలంలో మహిళ ఆత్మహత్యాయత్నం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో సోమవారం ఉదయం ఒక మహిళ అధికంగా నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కాగా తాను మాత్రలు మింగేముందు తీసిన సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో కలకలం రేపింది. వివరాలలోకి వెళితే... మహజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలిగా పనిచేస్తున్న మేకల లతా వద్దకు ఒక బాధిత మహిళా తనకు అన్యాయం జరిగిందని, నాకు న్యాయం చేయాలని వేడుకోగా.. బాధిత మహిళ తరపున పోరాటం చేయగా పలువురు దళిత సంఘం నాయకులు వేధింపులకు గురి చేశారని, వారి వేధింపులు తాళలేకనే ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్నానని, నన్ను వేధించిన నిందితులను కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియో ద్వారా మేకల లత వాపోయింది.

# సహస్రనామ ఫల పుష్పార్చన



హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 15 , ప్రభాతవార్త:

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ శాల్మలి కంద ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయం లో బహుళ ఏకాదశి సోమవారం సందర్భంగా స్వామి వారికి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, వెంకటేశ్వర్లు, నరసయ్య, ప్రశాంత్ కుమార్, చంద్రశేఖర్,ప్రమోద్ కుమార్,లక్ష్మి,పోటు మధు, సునీత, దేవులపల్లి అజయ్, అమిత ,పుష్ప,కవిత, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్ ,రమేష్, ఉపేందర్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల భవనానికి స్థలం కేటాయించాలి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :



సూర్యాపేట జిల్లా కేంద్రం లో ప్రభుత్వ పెన్షనర్లకు పక్కా భవనం నిర్మించుకో వడానికి స్థలం కేటాయిం చాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డు రావిళ్ళ సీతారామయ్య జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు లు కోరారు సోమవారం సాయంత్రం పౌరసరఫరాలు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ క్యాంపు కార్యాలయం లో ఆయన ను కలిసి వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో స్థలం కేటాయిస్తే నూత న భవనం నిర్మించుకుంటా మని వారు మంత్రికి విన్నవించారు స్థల సేకరణ కోసం జిల్లా కలెక్టర్ కు ఆదేశాలివ్వి ఇప్పించాలని కోరారు. రాష్ట్రంలో పెన్షనర్ల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవా లని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు హెల్త్ కార్డులు ఇవ్వాలని మంత్రిని ప్రత్యే కంగా కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు రాజు, వీరారెడ్డి పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు భవిష్యత్

## తరాలకు అలవాటు చేయాలి : గురు స్వామి శ్రీనివాస్

రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో పాటు మాలాధారణ, ప్రత్యేక



పూజలను కూడా తర్వాత తరాలకు అలవాటు చేయాలని గురుస్వామి పెండెం శ్రీనివాసులు కోరారు. సోమవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని శివాలయం ఆవరణలో చల్లూరు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమిష్టి మహా పడిపూజ కార్యక్రమం ను ఆయన పూజలు చేసిన అనంతరం భక్తుల నిర్దేశించి మాట్లాడారు. ఆచార్య బ్రహ్మశ్రీ, మహా శాస్త్ర తంత్ర పీఠాధిపతి కేరళ తాంత్రిక ప్రదీప్ కుమార్ తంత్రి చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది. చల్లూరు గ్రామానికి చెందిన గురుస్వామి బత్తిని సత్యనారాయణ గౌడ్, గురు స్వామి నంగునూరు వెంకటేష్ గౌడ్, గురు స్వామి సామల రమేష్, గంగు మహేందర్ స్వామి భీమ గాని రాజు స్వామి గంగు రాజిరెడ్డి స్వామి, కాకారం వంశి స్వామి, గుంటి సాయి స్వామి, శ్రీకాంత్ స్వామి భరత్ స్వామి కార్యక్రమం నిర్వహణ చేపట్టారు. యాదగిరిగుట్ట, తుర్కపల్లి చిన్నారి మాతలు అయ్యప్ప స్వామిని స్మరిస్తూ చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తుర్కపల్లి బృందం పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం సామూహిక భిక్ష కార్యక్రమం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమ నిర్వహణతో గ్రామమంతా శ్రీ స్వామివారి శరణు ఘోషతో, భక్తి పాటలతో మార్మోగింది. సర్పంచి భీమ గాని రూప బాల నరసయ్య పూజా సామాగ్రి అందజేశారు. ఉపసర్పంచి బొంత సుధాకర్, పలువురు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మాలాధారణ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం సంక్షేమం గ్రామ అభివృద్ధి కోసం పూజలు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు చెప్పారు.

## అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**.జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ ఆదేశించారు.**

**సూర్యాపేట, డిసెంబర్15, ప్రభాతవార్త:**

అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ ఆదేశించారు.3 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు.కలెక్టరెట్ లోని విసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సోమవారం ర్యాండమైజేషన్ జరిపించారు. మూడవ విడత ఎన్నికలు జరిగే చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర



అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు. జిల్లాలో మూడవ విడత లో మొత్తం 146 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, 1333 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచ్ లు, 157 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 124 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1176 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 30 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1538 ఓ.పీ.ఓలు 2026 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్తంభం బిగించి...ప్రమాదం తప్పించి

**.(వార్తా కథనానికి స్పందన)**

**మోతె డిసెంబరు15 ప్రభాత వార్త.**



.మోతె మండలంలోని సిరికొండ గ్రామం నుండి మేకలపాటి తండా కు వెళ్లే రహదారిపై విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉంది. ఈ సమస్యపై గత నెల నవంబర్ 19 న వార్తా దినపత్రిక లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం అనే శీర్షిక ప్రచురితమైనది. ఈ కథనానికి విద్యుత్




అధికారులు స్పందించారు. ట్రాన్స్ కో ఏఈ శాంతి ఆధ్వర్యంలో సిబ్బంది ఒరిగి పోయిన స్తంభం స్థానం లో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. లూజు గా ఉన్న విద్యుత్ లైన్ లను సరి చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## వెలువడ్డ మిశ్రమ ఫలితాలు

**రెండో విడతలో హస్తంకు నిరాశే**

**జోరు కొనసాగించిన బిఆర్ఎస్**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండో విడత ఫలితాలు రాజకీయ పార్టీల లెక్కలనే మార్చేశాయి. అధికార కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోగా, బీఆర్ఎస్ మాత్రం తన పట్టు సడలలేదని మరోసారి నిరూపించింది. మొత్తం ఫలితాల్లో కాంగ్రెస్ 58 స్థానాలు సాధించినా, గ్రామస్థాయి రాజకీయాల్లో కీలకంగా మారుతున్న ధోరణుల కారణంగా హస్తానికి స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. ఇక బీఆర్ఎస్ 55 స్థానాలతో కాంగ్రెస్‌ను తక్కువ తేడాతో వెంటాడుతూ రాజకీయంగా పైచేయి సాధించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.అదేవిధంగా సీపీఎం 4, బీజేపీ 1, ఇతరులు 4 స్థానాలు దక్కించుకోవడం ద్వారా స్థానిక రాజకీయాల్లో చిన్నపార్టీలు, స్వతంత్రుల ప్రభావం కొనసాగుతోందని స్పష్టమైంది. ఇదిలా ఉంటే పోచంపల్లి మండలంలో 10 కాంగ్రెస్ ,9 బిఆర్ఎస్, ఇతరులు 2,బీబీనగర్ మండలం కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బిజెపి 1, ఇతరులు 6, వలిగొండ మండలంలో కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 17, ఇతరులు 2, సిపిఎం 01, భువనగిరి మండలంలో బిఆర్ఎస్ 13, కాంగ్రెస్ మూడు, సిపిఎం ఒకటి ,రామన్నపేట మండలంలో బిఆర్ఎస్ 6, కాంగ్రెస్ 13, సిపిఎం 2 చొప్పున విజయకేతనం ఎగురవేసినట్లు సమాచారం.

**గ్రామస్థాయి లెక్కలు తారుమారు...**

ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులకన్నా అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్, గ్రామాల్లో వారి సామాజిక సంబంధాలు, ఆర్థిక బలం కీలకంగా మారాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ సంక్షేమ పథకాల్ని ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడినప్పటికీ, అవి ఓటుగా పూర్తిస్థాయిలో మారలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.మరోవైపు బీఆర్ఎస్ మాత్రం గ్రామాల్లో బలమైన క్యాడర్, పాత సంబంధాలు, మాజీ ప్రజాప్రతినిధుల నెట్‌వర్క్‌ను సమర్థంగా ఉపయోగించుకుంది.

**భువనగిరి, వలిగొండలో బీఆర్ఎస్ జోరు...**

ప్రత్యేకంగా భువనగిరి, వలిగొండ మండలాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఊహించినదానికంటే మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గత విభేదాలు, అభ్యర్థుల ఎంపికలో అసంతృప్తి హస్తానికి నష్టం చేకూర్చినట్లు సమాచారం.బీఆర్ఎస్ నేతలు మాత్రం గ్రామాల వారీగా ప్రచారాన్ని విభజించి, స్థానిక సమస్యలను ప్రధానంగా ఎత్తిచూపడం ద్వారా ఓటర్లను ఆకట్టుకున్నారని చెబుతున్నారు.

**రెండో విడత ఫలితాల ప్రభావం మలి విడతపై.**

.ఇప్పటికే వెలువడిన ఈ మిశ్రమ ఫలితాలు మలి విడత ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.కాంగ్రెస్‌లో ఆత్మవిశ్లేషణ ప్రారంభమైంది.బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది.చిన్నపార్టీలు, స్వతంత్రులు కీలకంగా మారే పరిస్థితి నెలకొంది.మలి విడతలో అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణలు, డబ్బు,ప్రభావం, కుల,సమీకరణలు మరింత కీలకంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ ఫలితాలు ఒక విషయాన్ని మాత్రం స్పష్టంగా చెబుతున్నాయి.గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రాజకీయాలకన్నా స్థానిక నాయకత్వమే కీలకం. కాంగ్రెస్‌కు ఇది హెచ్చరికగా, బీఆర్ఎస్‌కు ఇది ఉత్సాహాన్నిచ్చే సంకేతంగా మారింది. మలి విడతలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో చూడాల్సిందే.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

**పెద్దవూర, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె బషీర్ అన్నారు. సిఐటియు జాతీయ మహాసభల సందర్భంగా సోమవారం పెద్దఊరలో గ్రామపంచాయతీ సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె బషీర్ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మంగా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, శంకర్, అంజయ్య, సైదమ్మ, భీమరాజు, మైనుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిస్సయిన ఓటు పోలింగ్ కేంద్రంలో లభ్యం

**జాప్యం జరిగితే కోర్టుకు వెళ్దాం అంటున్న టిఆర్ఎస్ మద్దతుదారులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల తొలి విడతలో అధికారుల నిరక్ష్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బ్యాలెట్ బాక్స్‌లో ఉండాల్సిన ఓటు మిస్సవ్వడంతో తీవ్ర కలకలం చెలరేగింది. ఇదే సమయంలో నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామంలో సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచి అభ్యర్థిగా పోటీ చేశారు . ఫలితాల అనంతరం కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చినట్లు భావించిన ఎన్నికల అధికారులు విజేతను ప్రకటించారు. మరుసటి రోజునే ఈనెల 11న జరిగిన తొలి విడత ఎన్నికల్లో టిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి సంబంధించిన ఓట్లు పోలైన బ్యాలెట్ పేపర్ లు మురికి కాలువలో బ్యాలెట్ బయటపడటం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ విషయంపై మాజీమంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి తో పాటు ఆ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలు సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది అందుకు సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక ఎండిఓ జయలక్ష్మి తో పాటు మరో 12 మంది ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ సస్పెండ్ చేశారు.పంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య ప్రక్రియకు భంగం కలిగేలా చోటుచేసుకున్న ఈ ఘటనలు ఎన్నికల నిర్వహణపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పరిధిలోని వాసాలమర్రి గ్రామపంచాయతీలో తొలి విడతలోనే పోలింగ్ నిర్వహించగా, ఓట్ల లెక్కింపులో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ మద్దతుదారులకు సమాన సంఖ్యలో ఓట్లు రావడంతో ఫలితం తేలకుండాపోయింది. నిబంధనల ప్రకారం టాస్ నిర్వహించగా, కాంగ్రెస్ మద్దతుదారుడు విజయం సాధించాడు.అయితే పోలింగ్లో నమోదైన బ్యాలెట్ల పేపర్ల సంఖ్యకు కౌంటింగ్ సంఖ్యకు ఒక బ్యాలెట్ పేపర్ తక్కువ రావడంతో కొంత గందరగోళం తలెత్తింది . పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులకు మిస్సింగ్ అయిన బ్యాలెట్ పేపర్ లెక్కలోకి తీసుకోకుండా ప్రస్తుతం పోలింగ్ బాక్స్ లో ఉన్న ఓట్లను కౌంటింగ్ చేయగా ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చాయి దీంతో టాస్ విధానం పాటించడంతో కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన అభ్యర్థిని విజయం వరించింది. ఓటమిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పలుగుల ఉమారాణి మిస్సింగ్ అయిన బ్యాలెట్ పేపర్ పై ఆర తీయగా పోలింగ్ కేంద్రాల్లో మిస్సింగ్ అయినా బ్యాలెట్ పేపర్ లభించిందని,ఈ ఘటనపై బాధితురాలు జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ఆమె కోరింది. మరోవైపు టీఆర్ఎస్ (బిఆర్ఎస్) మద్దతుదారులు కూడా ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే చర్యలు తీసుకోకపోతే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరిస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కట్టుదిట్టం చేయాలని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిరక్ష్యమే ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని వారు విమర్శిస్తున్నారు.

**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364